RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 127 శుక్రవారం, జూన్ 21, 2024 పేజీలు : 4

### కవితకు మరో షాక్ రెడీ?

న్యూఢిల్లీ: బిఆర్ఎస్ ఎంఎల్ సి కవిత జ్యుడీషియల్ కస్టడీ శుక్రవారంతో ముగియనుంది. అయితే ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు తీహార్ జైలు అధికారులు హాజరుపరచనున్నారు. అయితే... ఆమె జ్యుడీషియల్ కస్టడీని మళ్లీ పొడగించే అవకాశం ఉందని ఢిల్లీ వర్గాల్లో గుసగుసలు. అయితే రేపు ఎలాంటి ట్విస్ట్ ఉండనుందో వేచి చూడాల్సిందే.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల...

# సమస్య పరిష్కరిస్తాం

ఖమ్మం: గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో జర్నలిస్టులు చాలా కష్టాలు పడ్డారని ఐ అండ్ పిఆర్ , రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పత్రికా స్వేచ్ఛను గత పదేళ్లుగా అణచేశారన్నారు. విలేకరులపై దాడులు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చట్టాన్ని తెస్తామని కూడా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు అందజేయడానికి త్వరలో ఓ పాలసీ అమలుచేస్తామన్నారు. టియూడబ్ల్యుజె(ఐజెయూ) రాష్ట్ర సమావేశానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ విషయాలు తెలిపారు. " మాజీ ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్ రావు జర్నలిస్టులను నిర్లక్ష్యం చేశారని, కానీ పూర్వ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మీడియాకు అనుకూలంగా వ్యవహరించారు" అన్నారు. "తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ముఖ్య పాత్ర పోషించారు. బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కేవలం వాగ్దానాలే చేశారు తప్ప జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించలేదు. ఆయనవన్నీ శుష్క వాగ్దానాలే. ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కేటాయించిన భూమిని హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీకి త్వరలో అప్పగించడానికి సిద్ధంగా ఉన్నారు. దానికి సంబంధించిన జివో వారం లేక 10 రోజుల్లో విడుదలచేయొచ్చు. మండలాలు, జిల్లాల్లో, హైదరాబాద్ లోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఓ పాలసీ



తీసుకురానున్నాము. జూన్ లో ముగిసే అక్రిడిటేషన్ వ్యాలిడిటీని మరో మూడు నెలలు పెంచనున్నాము. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన అన్ని కమిటీలను త్వరలో పునరుద్ధరిస్తాం" అని పొంగులేటి తెలిపారు.

## 317 జీవో వల్ల...

# నష్టపోయాం

### డిప్యూటీ సీఎంకు 2012 బ్యాచ్ ఎస్ఐల మొర



హైదరాబాద్ : ఒకే బ్యాచ్ లో సర్వీస్ లో చేరినా పదోన్నతుల విషయంలో తీరని అన్యాయం జరిగిందని 2012 బ్యాచ్ ఎస్సైలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమగోడును వెల్లబోసుకున్నారు. గురువారం హైదరాబాదులో ఉప ముఖ్యమంత్రిని కలిసి 2012 బ్యాచ్ లో 146 మంది ఎస్సైలుగా ఎంపికయ్యామన్నారు. తమ బ్యాచ్ కి చెందిన 42 మందికి ఇన్స్పెక్టర్ లుగా 2021-22 ప్యానెల్ లో పదోన్నతి కల్పించారని వివరించారు. 317 జీవో వల్ల తాము సీనియార్టీలో వెనుకబడిపోయి 12 ఏళ్లుగా ఎస్సైలు గానే పనిచేస్తున్నామన్నారు. తమ బ్యాచ్ కు చెందిన వారికి తాము సెల్యూట్ చేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. పాత సీనియార్టీ ప్రకారం తమకు పదోన్నతులు కల్పించాలని విన్నవించారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తమ సమస్యను విని సానుకూలంగా స్పందించారని, త్వరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని 2012 బ్యాచ్ ఎస్ఐలు తెలియజేశారు.



## ఆ ఓట్లతో రేవంత్ సిఎం, మోడీ ప్రధాని అయ్యారు... జగన్ ఎందుకు కాలేదు?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ఘోర ఓటమిని చవి చూసింది. దీంతో వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి పేపర్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరిపితే బాగుంటుందని ట్వీట్ చేశారు. అభివృద్ధి చెందిన దేశాలు ఎన్నికలలో పేపర్ బ్యాలెట్‌ను వాడుతున్నాయని చెప్పారు. దీంతో మాజీ మంత్రి రోజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి అన్ని సీట్లు రావడం గురించి చిన్న పిల్లాడిని అడిగిన చెబుతారని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబం తన కుటుంబంగా భావించి సంక్షేమ పథకాలు అందించామని, పేదరిక నిర్మూలన ధ్యేయంగా పని చేశామని, ఎపిని అని విధాలుగా అభివృద్ధి చేసిన 11 సీట్లు రావడం ఏంటని అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 40 శాతం ఓట్లతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, లోక్ సభ ఎన్నికలలో 40 శాతం ఓట్లతో నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారన్నారు. జగన్‌కు 40 శాతం ఓట్లు వస్తే 11 సీట్లు ఏలా వస్తాయని రోజా అడిగారు. గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే టిడిపి, జనసేన నాయకులు భుజాలు తడుముకుంటున్నారని మండిపడ్డారు.

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా...

# బుచ్చయ్య చౌదరి ప్రమాణం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్ గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో ప్రొటెం స్పీకర్ గా అధికారిక లాంఛన కార్యక్రమం పూర్తి చేశారు. ఏపి అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం నుంచి ఆరంభ కానున్నాయి. ఆయన సమక్షంలో 175 మంది ఎంఎల్ఏలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత స్పీకర్ ను శాసనసభ్యులు ఎన్నుకోనున్నారు. ఇప్పటికే స్పీకర్ గా నర్సీపట్నం ఎంఎల్ఏ అయ్యన్న పాత్రుడికి పట్టం కట్టాలని సీనియర్ నేతలు ప్రతిపాదించారు. టిడిపి అధిష్ఠానం కూడా ఆయన వైపే మొగ్గు చూపుతోంది. ఇదిలావుండగా డిప్యూటీ స్పీకర్ పదవిని జనసేన పార్టీ అభ్యర్థికి కేటాయించాలనుకుంటున్నట్లు వినికిడి. అందుకు నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం మాధవి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం.




# ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపగల మోడీ పేపర్ లీకులు ఆపలేరు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసి-నెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, వినమ్రంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది వ్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గట్టెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు.



# విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం...

## నీట్-నెట్ లికేజీ వివాదంపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ వివాదాల్లో చిక్కుకుంది. మరోవైపు యూజీసీ నెట్ పరీక్షను రద్దు చేస్తూ విద్యాశాఖ బుధవారం నిర్ణయం తీసుకుంది. నీట్ యూజీ పరీక్షకు సంబంధించి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాలే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ లేదని చెప్పారు. నీట్ పరీక్షకు సంబంధించి బీహార్ ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని.. విద్యాశాఖ మంత్రిగా ఈ విషయంలో నైతిక బాధ్యత వహిస్తానని చెప్పారు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. ఇప్పటికే పాట్నా నుంచి



కూడా కొంత సమాచారం అందిందని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ఈరోజు ఈ విషయమాపి చర్చించమని వెల్లడించారు. ఈ ఘటనపై పాట్నా పోలీసులు కేసు నమోదు చేశారు. త్వరలో సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. ఖచ్చితమైన సమాచారం వచ్చిన వెంటనే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ఎన్టీఏ ప్రభుత్వంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ వివాదంపై ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని వేయనున్నదని తెలిపారు. ఎన్టీఏకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా పారదర్శకతను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన రౌస్ అవెన్యూ కోర్టు

# ఊరట

న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు భారీ ఉపశమనం లభించింది. ఆయనకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష పూచీకత్తుపై ప్రత్యేక న్యాయమూర్తి బెయిల్‌ను మంజూరు చేశారు. కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై అవెన్యూ కోర్టు వెకేషన్ న్యాయమూర్తి బిందు గురువారం విచారణ జరిపారు. బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేజ్రీవాల్ శుక్రవారం విడుదలయ్యే అవకాశం ఉంది. రూ.లక్ష బెయిల్ బాండ్ చెల్లించిన తర్వాత ఆయన విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఆర్డర్‌పై 48గంటల పాటు స్టే విధించాలని ఈడీ కోరగా.. కోర్టు తిరస్కరించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మార్చి 21న కేజ్రీవాల్‌ను మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయన సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఆయన జూన్ 2న తిహార్ జైలులో లొంగిపోయారు. కేజ్రీవాల్ కు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయని, లిక్కర్ పాలసీ లబ్ధి పొందిన వ్యాపారస్తులు కేజ్రీవాల్ కు ముడుపులు అందజేశారని కోర్టుకు తెలియపరిచారు. లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో ఆప్ లబ్ధి పొందిందని, సౌత్ గ్రూప్ నుంచి 100 కోట్ల ముడుపులు అందాయని, అందులో కొంత మొత్తాన్ని గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ వినియోగించుకుందని, కేజ్రీవాల్ హొటల్ బిల్స్ కు ఆ ముడుపుల నుంచే చెల్లించారని ఈడీ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. అలాగే కేజ్రీవాల్ తన మొబైల్ పాస్ వర్డ్ చెప్పడం లేదన్నారు.



ఆధారాలను ధ్వంసం చేసే ప్రయత్నం జరుగుతోందని, కాబట్టి కేజ్రీవాల్ కు బెయిల్ ను వ్యతిరేకిస్తున్నామని ఈడీ లాయర్ వాదించారు. అయితే, కేజ్రీవాల్ తరుపు న్యాయవాది వాదనలను కోర్టు పరిగణలోకి తీసుకుంది.

## సంపాదకీయం

# శరణార్థుల పట్ల చేయూత ఏదీ......?

అకారణంగా తమ తప్పు ఏమీ లేకున్న బలవంతంగా అమాయక ప్రజలు యుద్ధాలు, తీవ్ర సంక్షోభాలు, హింసాత్మక ఘటనలు లేదా ప్రకృతి వైపరీత్యాల కోరల్లో చిక్కి తమ స్వస్థలాలు తక్షణమే వదిలి ప్రాణ రక్షణను దృష్టిలో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు వలసలు వెళ్లి తాత్కాలిక ఆశ్రయాలను పొందడం అనాదిగా, అమానవీయంగా జరుగుతూనే ఉన్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నిమిషానికి 20 మంది ప్రజలు శరణార్థులుగా తమ నివాసాలు వదిలి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇతర దేశాలు/ప్రాంతాలకు వలస వెళ్ళడం జరుగుతున్నది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70.8 మిలియన్ల శరణార్థులు ఉన్నారని, వీరిలో 30 మిలియన్లు 18 ఏండ్ల లోపు వయస్సు ఉన్న వారే అని తెలుస్తున్నది. కుల, మత, జాతి, జాతీయత, సంస్థల్లో సభ్యత్వం, యుద్ధాలు, సంక్షోభాలు, ఇతర ప్రదేశాల్లో ఆశ్రయం కోరడం లాంటి కారణాలతో సాధారణ జనులు శరణార్థులుగా మారడం జరుగుతుంది. నేడు భీకరంగా కొనసాగుతున్న రష్యా – ఉక్రెయిన్, ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధాల మూలంగా నేటికి దాదాపు 10 మిలియన్ల శరణార్థులు పలు పొరుగు దేశాలకు, సురక్షిత ప్రాంతాలకు వలసలు వెళ్లడం విచారకరం. ఇలాంటి శరణార్థులు, ముఖ్యంగా వారి పిల్లలు అనేక అవస్థలు పడుతూ, అమానవీయ దుర్భర జీవితాలను గడపడం మనందరం విన్నాం. శరణార్థులు విద్య, వైద్యం, కనీస అవసరాలు లాంటి వసతులకు బహుదూరంగా బతకడం గమనించిన ఐరాస 20 జూన్ 2001న 50వ శరణార్థుల సదస్సు నిర్వహించడం జరిగింది. దానికి గుర్తుగా ప్రతి ఏట 20 జూన్ రోజున 'ప్రపంచ శరణార్థుల దినం' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. ఎలాంటి శరణార్థులకైనా కనీస మానవ హక్కులను కల్పిస్తూ ఆరోగ్య భద్రత, పోషకాహార సరఫరా, పిల్లలకు విద్య, మానసిక ఆరోగ్యం లాంటి వసతులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ మరియు ప్రజల కనీస కర్తవ్యంగా తీసుకోవాలి. 'యూయన్ రెఫ్యూజీ ఏజెన్సీ (ఐరాస శరణార్థుల ఏజెన్సీ)' ద్వారా వైద్య ఆరోగ్య భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, మానసిక ఆరోగ్యం, గౌరవ జీవనోపాధి, సంపూర్ణ రక్షణ, జీవన ప్రమాణాల పెంపుదల, విద్యా వసతులను సహానుభూతితో కల్పిస్తూ, వారి మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రపంచ శరణార్థుల దినం–2024 థీమ్‌గా 'శరణార్థుల పట్ల సహానుభూతి, అవగాహన పెంపొందించుకుందాం' అనే అంశాన్ని తీసుకొని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. శరణార్థుల పిల్లలకు సరైన విద్యా వసతులు కల్పించడం, వారి భవితను నిర్మించే యజ్ఞంలో పాలు పంచుకోవడం జరగాలి. ప్రపంచ శరణార్థుల దినం వేదికగా శరణార్థుల పిల్లలకు పలు వినోద కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, ఆటల పోటీలు, ఆత్మవిశ్వాసం నింపే సదస్సులు, వారి సమస్యల పట్ల విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. శరణార్థులను మానవీయ కోణంలో చూస్తూ జనజీవన స్రవంతిలో కలిసే విధంగా చర్యలు తీసుకోవడం, వారి సమగ్రాభివృద్ధికి దోహదపడడం కొనసాగాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. శరణార్థులను దేశం/ప్రాంతం నుంచి బహిష్కరించడం చేయకుండా ఆ వర్గాలకు కనీస పని, గృహ వసతి, విద్య, వైద్యం, మానవ హక్కులు, స్వేచ్ఛ లాంటి కనీస అవసరాలను సత్వరమే కల్పించాలి. భారతదేశ ప్రభుత్వం శ్రీలంక తమిళులు, 1947–దేశ విభజన బాధితులు, భారత పునాదులు కలిగిన మైనారిటీలు, 1971 బంగ్లాదేశ్ మారణహోమ బాధితులను చట్టరీత్య శరణార్థులుగా అంగీకరించడం జరిగింది. ఇండియాకు వలసల ద్వారా చేరిన విదేశీయులు తమ దేశానికి తిరిగి వెళ్ళకుండా చట్టవ్యతిరేకంగా అక్రమ వలసదారులుగా మన దేశంలోనే తిష్ట వేయడం జరుగుతున్నది. వీరిని చట్టవ్యతిరేక శరణార్థులుగా గుర్తిస్తున్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, మేఘాలయ ప్రాంతాల్లో 11.3 మిలియన్లకు పైగా బంగ్లాదేశీ హిందువులు ఇండియాలో శరణార్థులుగా చేరారని తెలుస్తున్నది. ప్రతి ఏటా 5,000 హిందువులు పాకిస్థాన్ నుంచి శరణార్థులుగా ఇండియా చేరుతున్నారని, 1950–2020 మధ్య కాలంలో 3.5 లక్షల పాకిస్థాన్ హిందువులు ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ మరియు హర్యానా ప్రాంతాలకు చేరి జీవిస్తున్నారని అంచనా. గత దశాబ్దకాలంలో 99 శాతం ఆఫ్ఘనిస్థాన్ హిందూ మరియు సిక్కులు భారత్‌కు శరణార్థులుగా చేరడం జరిగింది. 2020–2050 మధ్యకాలంలో ఏడాదికి 6.9 మిలియన్ల బంగ్లాదేశీయులు ఇండియాకు అక్రమ వలసదారులుగా వస్తారని అంచనా వేస్తున్నారు. ఇటీవల మయన్మార్‌లో జరిగిన మిలిటరీ దాడితో చట్టవ్యతిరేకంగా అధిక సంఖ్యలో అక్రమ వలసదారులు చేరుతున్నారని తెలుస్తున్నది. పొరుగు దేశాల నుంచి అక్రమ వలసలు అరికట్టే నిర్దిష్ట చట్టాలు నేటికీ లేకపోవడం విచారకరం. ఇటీవల కేంద్రప్రభుత్వ తీసుకు వచ్చిన 'సిటిజెన్ అమెండ్మెంట్ ఆక్ట్, సిఏఏ' కూడా విదేశీ అక్రమ వలసలను అరికట్ట లేక పోయిందని తెలుస్తున్నది.

# పవన్ మార్క్ కృష్ణతేజ

**గుంటూరు:** కొణిదల పవన్ కళ్యాణ్. పదేళ్ల పాటు అధికారం కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి. పవర్ స్టార్ గా అభిమానుల గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న కీర్తిని దాటి తిరిగి ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయాలే మార్గమని పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టిన వ్యక్తి. అనేక అవమానాలు అడ్డంకులు దాటి మొన్నటి ఎన్నికల్లో 21స్థానాల్లో పోటీ చేసి 21 స్థానాలు గెల్చుకుని అసెంబ్లీలో అడుగుపెట్టిన జనసేనాని. అలాంటి నాయకుడికి టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద బాధ్యతలు అప్పగించారు. డిప్యూటీ సీఎంతోపాటు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్, అటవీ–పర్యావరణం,సైన్స్ టెక్నాలజీ మంత్రిత్వశాఖలు కట్టబెట్టారు. ఇక చేతిలో ఉన్నది ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వాళ్లకు మేలు చేయటం తిరిగి రుణం తీర్చుకోవటమే. అందుకోసం పవన్ కళ్యాణ్ కు ఓ అద్భుతమైన టీమ్ కావాలి. ప్రత్యేకించి పవన్ పాలనలో ఆయన అనుకున్న లక్ష్యాలను నెరవేర్చటానికి సివిల్ సర్వెంట్స్ అధికారులుగా ఉండటం అవసరం. ఖీఖీఖీ సినిమాలో ఓ డైలాగ్ ఉంటుంది యుద్ధాన్ని వెతుక్కుంటూ ఆయుధాలు వాటంతట అవే వస్తాయని. అలా ఓ ఆయుధం యుద్ధాన్ని వెతుక్కుంటూ కేరళ నుంచి ఏపీకి వస్తున్నట్లు సమాచారం. ఆయన పేరే మైలవరపు కృష్ణతేజ. కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారి. తెలుగు వ్యక్తి. ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ జిల్లా కలెక్టర్.ఎందుకు పవన్ కల్యాణ్ ఏరికోరి కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారిని తన పేషీలోకి తెచ్చుకోవాలనుకుంటున్నారనేది చాలా ఆసక్తికరం. పవన్ కల్యాణ్ దృష్టిని అంతలా ఆకర్షించేలా కృష్ణతేజ తన ఏడేళ్ల కెరీర్‌లో ఎన్ని ఘనతలు సాధించారో తెలుసుకోవటం చాలా అవసరం. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కృష్ణతేజ 2014 సివిల్స్ పరీక్షలో 66 ర్యాంకు సాధించి విజేతగా నిలిచారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న తర్వాత 2017లో కేరళ క్యాడర్‌లో అలెప్పీ జిల్లా సబ్ కలెక్టర్ గా నియమితులైన కృష్ణతేజ చాలా తక్కువ సర్వీస్‌లోనే దేశవ్యాప్తంగా పేరు సంపాదించారు. ఆయన కెరీర్‌లో అద్భుతమైన పేరు సంపాదించిపెట్టిన, పవన్ లాంటి నాయకులను అంతలా ఆకర్షించిన ఘటనలు ఏంటో చూద్దాం. 2018లో వచ్చిన కేరళ వరదలు ఆ రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. ఆ వరదల ప్రభావం భయానకంగా పడిన జిల్లాల్లో అలెప్పీ ఒకటి. వరదల సమయంలో అలెప్పీ జిల్లాకు సబ్ కలెక్టర్ గా ఉన్న కృష్ణతేజకు పూర్తి స్థాయి అధికారిగా అదే ఫస్ట్ పోస్టింగ్. రైస్ బౌల్ ఆఫ్ కేరళగా పిలుచుకునే కుట్టునాడు ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాతయనే ముందస్తు సమాచార సబ్ కలెక్టర్ గా ఉన్న కృష్ణతేజకు అందిందింది. అంతగా అనుభవం లాంటి ఆఫీసర్లు సాధారణంగా అలాంటి సందర్భాల్లో కలెక్టర్ పైనో, లేదా ఎమ్మెల్యేలు, మంత్రుల వంటి రాజకీయనాయకుల నిర్ణయాలపైనో ఆధారపడతారు వాటి కోసం ఎదురు చూస్తున్నారు. కానీ కృష్ణతేజ ఆపరేషన్ కుట్టునాడు అనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న రెండున్నర లక్షల మంది ప్రజలను 48గంటల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. స్థానిక మత్స్యకారులు, బోటు యజమానులు అందరితోనూ హుటాహుటిన సమావేశమైన కృష్ణతేజ ఈ రెస్క్యూ ఆపరేషన్ ను ప్రారంభించారు. పై అధికారులకు ఏం జరిగిందో తెలిసే లోపే స్థానిక యువతతో కలిసి 48గంటల్లో రెండున్నర లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కృష్ణతేజ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆపరేషన్ కుట్టునాడు సూపర్ సక్సెస్. స్వయంగా రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న కృష్ణతేజ వరదల ప్రభావం లోతట్టు ప్రాంతాల ప్రజలపై పడకుండా తప్పించగలిగారు. ఇది ఓ ఐఏఎస్ అధికారిగా ఆయన సాధించిన మొదటి విజయం. దేశంలోనే అతి సమర్థవంతమైన రెస్క్యూ ఆపరేషన్స్ లో ఒకటిగా ఆపరేషన్ కుట్టునాడు నిలిచింది.ఆపరేషన్ కుట్టునాడు అనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి సక్సెస్ చేసి కృష్ణతేజ ఊరుకోలేదు. వరదల ప్రభావం తగ్గిన తర్వాత బాధితుల కోసం ఏమైనా చేయాలనే దిశగా ఆలోచనలను సాగించారు. ఓ ప్రభుత్వ అధికారిగా గవర్నమెంట్ నుంచి అందే సాయం కోసమే ఎదురుచూస్తూ కూర్చోకుండా 'ఐయామ్ ఫర్ అలెప్పీ' పేరుతో ఓ ఫేస్ బుక్ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఇది ఎంతో మంది కేరళవాసులను ఆకర్షించింది. అలెప్పీ కి తమ వంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం ఇంటర్నెట్ లో వైరల్ గా మారటంతో వేరే రాష్ట్రాల నుంచి అలెప్పీ కోసం సాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈనాడు సంస్థల అధినేత దివంగత రామోజీరావు తన పత్రిక ద్వారా విరాళాలను సేకరించి అలెప్పీలో ఇళ్లను నిర్మించి బాధితులకు అందించాలనే ప్రాజెక్టును చేపట్టారు. ఆ బాధ్యతలను కృష్ణతేజకే రామోజీరావు అప్పగించారు. బాహుబలి టీమ్ ద్వారా రాజమౌళి, యాంకర్ సుమ ఇలా ఎంతో మంది అలెప్పీలో బాధితుల కోసం తరలివచ్చేలా కృష్ణతేజ మాట్లాడి ఒప్పించగలిగారు.పడవలు కోల్పోయిన వారికి జీవనోపాధి కోసం పడవలు, నిత్యావసర సరుకులు, స్కూళ్లను తిరిగి కట్టడం, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తిరిగి సొంత ఇంటిని కట్టించి ఇవ్వటం ఐయామ్ ఫర్ అలెప్పీ ఓ ఫేస్ బుక్ సాధించిన విప్లవం అంతా ఇంతా కాదు. యునిసెఫ్ లాంటి సంస్థల దృష్టిని ఆకర్షించి వాళ్లే పేజ్ ను మెయింటైన్ చేశారంటే అర్థం చేసుకోవచ్చు కృష్ణతేజ ప్రణాళికలు ఏ స్థాయిలో ఉంటాయో. వరదల కారణంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్ ను తిరిగి ప్రారంభించేలా చేశారు. 2019లో కేరళవాసులు అక్కున చేర్చుకున్న అల్లు అర్జున్ ను, ఆ తర్వాత ఏడాది క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ను బోట్ రేస్ కి అతిథులుగా పిలిచి పర్యాటకులను అలెప్పీ వైపు ఆకర్షించేలా కృష్ణతేజ చేయగలిగారు.

# ఢిల్లీలో ఎండలు.. - 20 మంది మృతి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ ప్రజలు కు ఓ వైపు నీటి కష్టాలు..మరోవైపు ఎండలతో అష్టకష్టాలు పడుతున్నారు. ఎండదెబ్బకు జనం పిట్టల్లా రాలిపోతున్నారు. 24 గంటల్లో 20 మంది ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతను అద్దం పడుతోంది. వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వడదెబ్బతో ఆస్పత్రులకు వచ్చే బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూపీలో వడదెబ్బకు 81 మంది ప్రాణాలు కోల్పోయారు.వారం రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. 50 డిగ్రీల టెంపరేచర్ నమోదయ్యిందేమో అన్న ఫీలింగ్.. ఢిల్లీవాసుల్లో కలుగుతోంది. సగటున 46 డిగ్రీల టెంపరేచర్ రికార్డ్ అవుతున్నట్టు ఐఎండీ అధికారులు తెలిపారు. గత వారం రోజులుగా ఢిల్లీలో యావరేజ్‌గా టెంపరేచర్ 46 డిగ్రీలపైనే ఉంటుందని ఎఓఅ స్పష్టం చేసింది. భానుడి ప్రచండ వేడిమికి జనం పిట్టల్లా రాలిపోతున్నారు. ఎండ తీవ్రత తట్టుకోలేక 46 మందికిపైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మరో 17 మంది వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు.ఢిల్లీతో పాటు ఉత్తర భారతమంతా హీట్‌వేవ్ జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఢిల్లీ, యూపీ, హర్యానా, ఉత్తరాఖండ్, జార్ఖండ్‌తోపాటు పంజాబ్‌లో వేడిగాలుల తీవ్రత మరింత పెరిగింది. గత 24 గంటల్లో ఒక్క బిహార్‌లోనే 22మంది మృతి చెందారంటే పరిస్థితి ఏ విధంగా ఇట్టే అర్థమైపోతుంది. పెరిగిన ఉష్ణోగ్రతలతో మనుషులే కాదు..పక్షులు కూడా చనిపోతున్నాయి. ఢిల్లీ పరిసరాలతోపాటు హర్యానా, పంజాబ్, యూపీలో అనేక జంతువులు, పక్షులు ఎండ వేడిమి తట్టుకోలేక మృత్యువాత పడుతున్నాయి.ఉదయం 6 గంటల నుంచే ఢిల్లీలో ఎండత తీవ్రత కన్పిస్తోంది. ఇళ్ల నుంచి బయటకు రావడానికి జనం జంకుతున్నారు. ఢిల్లీలో ఇలాంటి ఎండలు ఎప్పుడు చూడలేదని స్థానికులు చెబుతున్నారు. ఎండల తీవ్రతను తట్టుకోవడానికి జనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ఢిల్లీతో పాటు యూపీలో రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. ప్రయాగ్‌రాజ్లో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎప్పుడూ చల్లగా ఉండే హిమాచల్ప్రదేశ్ కూడా ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్నది. ఇక్కడ 44 డిగ్రీల టెంపరేచర్ నమోదవుతున్నది. సగటు ఉష్ణోగ్రత కంటే 6.7 డిగ్రీలు ఎక్కువ రికార్డ్ అవుతున్నట్టు ఐఎండీ అధికారులు తెలిపారు. జమ్మూకాశ్మీర్, కాంగ్రాలోనూ ఎండలు దంచికొడ్తున్నాయి. ఇక్కడ 40.8 డిగ్రీల టెంపరేచర్ నమోదవుతున్నది. జమ్మూలో ఉష్ణోగ్రత 44.3 డిగ్రీలకు టచ్ అయింది. రాజస్థాన్లోని గంగానగర్లో అత్యధికంగా 46.2 డిగ్రీలు రికార్డయింది

# డిసెంబర్ నుంచి ఓదార్పు యాత్ర 2.0 కు శ్రీకారం

**విజయవాడ:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మళ్లీ ఓదార్పు యాత్రచేపట్టనున్నారు. గురువారం తాడేపల్లిలో జరిగిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల అనంతరం జరిగిన రాజకీయ దాడుల్లో గాయపడ్డవారిని ఆయన పరామర్శించనున్నారు. ఈ సమావేశంలో పోటీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు, గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అలాగే, వైసీపీ ఓటమితో కుంగిపోయి మృతి చెందిన కుటుంబాలను పరామర్శిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది డిసెంబర్ నుంచి లేదా వచ్చే ఏడాది జనవరి నుంచి ఆయన ఓదార్పు యాత్ర చేపట్టనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి, ప్రతి గడపకూ మనం చేసిన మంచిని ప్రజలు మరిచిపోరని వైఎస్ జగన్ పార్టీ నేతలతో అన్నారు. 'ఇదే ప్రజలు 2029 నాటికి చంద్రబాబు మోసాలు, ప్రలోభాలు గుర్తించి రెట్టించిన ఉత్సాహంతో వైసీపీని అధికారంలోకి తెచ్చుకుంటారు. ఈసారి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు షేర్ అంటే 2019తో పోలిస్తే కేవలం 10 శాతం ఓట్లు తగ్గాయి. ఈ 10 శాతం ప్రజలు కూడా చంద్రబాబు మోసాలు, ప్రలోభాలను గుర్తిస్తారు. ప్రతీ కుటుంబానికి మనం చేసిన మంచి ఏంటో ప్రజలకు తెలుసు. విశ్వసనీయతకు మనం చిరునామా. మనం చేసిన మంచే మనకు శ్రీరామరక్ష. ఈ రోజుకీ జగన్ అబద్ధాలు చెప్పడు. మోసాలు చేయడు అని ప్రజలకు తెలుసు. ప్రజలతో కలిసి చేసే పోరాటాల్లో వైసీపీకి, జగన్‌కు ఎవ్వరూ సాటిరారు. ప్రజలకు మరింత దగ్గరయ్యే కార్యక్రమాలు, ప్రజల తరఫున పోరాటాలు చేస్తాం. ఏకంగా స్పీకర్ పదవి తీసుకోబోయే వ్యక్తి మాట్లాడుతున్న మాటలు మనం సోషల్ మీడియాలో చూస్తున్నాం. ఇలాంటి కౌరవులు ఉండే సభకు మనం వెళ్లాల్సి ఉంటుంది.' అని జగన్ పేర్కొన్నారు.ఎన్నికల్లో ఓడిపోయామన్న భావనను మనసులోంచి తీసేయాలని పార్టీ నేతలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. 'న్యాయంగా, ధర్మంగా మనం ఓడిపోలేదు. ప్రతీ ఇంట్లోనూ మనం చేసిన మంచి ఉంది. మళ్లీ రికార్డు మెజార్టీతో గెలుస్తాం. మన కార్యకర్తలకు మనం తోడుగా ఉండాలి. ఎప్పుడూ చూడని విధంగా మన కార్యకర్తలపై, పార్టీ సానుభూతిపరులపై దాడులు చేస్తున్నారు. కొన్నిచోట్ల అవమానాలు, ఆస్తుల నష్టం కలిగిస్తున్నారు. వీళ్లందరికీ భరోసా ఇవ్వాలి. రాబోయే రోజుల్లో నేను కార్యకర్తలను కలుసుకుంటాను. పార్టీ జెండాలు మోసి కష్టాలు పడ్డ వారికి తోడుగా ఉంటాను. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ స్థానిక నేతలు అంతా అందరికీ భరోసా ఇవ్వాలి. మనలో నిరాశకు ఎట్టి పరిస్థితుల్లోనూ చోటివ్వకూడదు. ప్రతి అభిమాని, కార్యకర్తకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మనది.' అని జగన్ పిలుపునిచ్చారు.'మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేసినా ఎన్నికల ఫలితాలు ఇలా రావడం ఆశ్చర్యం కలిగించింది. ఫలితాలు చూసిన తర్వాత శకుని పాచికల కథ గుర్తుకువచ్చింది. శకుని పాచికల మాదిరిగా ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కానీ ఆధారాలు లేకుండా ఏమీ మాట్లాడలేం. ఇప్పుడు కేవలం ఇంటర్వెల్ మాత్రమే. శ్రీకృష్ణుడు తోడుగా ఉన్నా పాండవులు ఓడిపోతారు. ధర్మం, విశ్వసనీయత, నిజాయతీ తప్పకుండా గెలుస్తాయి. ప్రతి ఒక్కరూ ఒక అర్జునుని మాదిరిగా తిరిగి విజయం సాధిస్తారు.' అని జగన్ పేర్కొన్నారు.

## ఇక నుంచి ముద్రగడ పద్మనాభరెడ్డి

**కాకినాడ:** రాజకీయాల్లో సవాళ్లు విసురుకోవడం కామన్. కానీ వాటిపై నిలబడటం మాత్రం చాలా అరుదు. ఎన్నికల్లో సమయాల్లో.. అప్పుడున్న వాడి వేడిలో సవాళ్లు విసురుకోవడం.. ఆ తర్వాత పలు కారణాలు చెప్పి తప్పించుకోవడం పరిపాటి. కానీ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం మాత్రం అందుకు మినహాయింపు అనే చెప్పాలి. గత ఎన్నికల ప్రచార సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు ముద్రగడ. పవన్‌ను పిఠాపురంలో ఓడిస్తానని ఛాలెంజ్ చేశారు. ఒకవేళ.. అలా జరక్కపోతే.. తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని శపథం చేశారు. అయితే ఎన్నికల్లో పవన్ పిఠాపురం నుంచి బంపర్ మెజార్టీతో గెలుపొందారు. సవాల్ ఓడిపోవడంతో మాటకు కట్టుబడి పేరు మార్చుకున్నారు ముద్రగడ.జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. 5వ తేదీన ముద్రగడ మీడియా ముందుకు వచ్చారు.

# కుమార్తె పై అత్యాచారం

**హైదరాబాద్:** కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే కాలయముడయ్యాడు. పాడుపని చేయాలని బలవంతం చేశాడు. ఒప్పుకోని ఆ చిన్నారి పదిమందికి చెప్పి పరువు తీస్తుందని హతమార్చాడు. హైదరాబాద్‌లో జరిగిన ఈ దుర్ఘటన పరిస్థితులు ఎంతలా దిగజారాయో చెబుతోంది.మహబూబ్‌నగర్ జిల్లా మరిపెడ మండలానికి బానోతు నరేష్ ఫ్యామిలీ బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చింది. మియాపూర్‌లోని నడిగడ్డ తండాలో భార్య, 13 ఏళ్ల కుమార్తెతో కలిసి ఉంటున్నాడు నరేష్. ఫుడ్‌డెలవరీ బాయ్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తరచూ ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూసే నరేష్‌కు 13 ఏళ్ల కుమార్తెపై పాడుబుద్ధి పుట్టింది.కొన్ని రోజులు నుంచి ఫోన్ డిస్ప్లే పని చేయడం లేదు. దీంతో అతనిలై లైంగిక కోరికలు ఎక్కువ అయ్యాయి. అందులోనూ మందుకు బాగా అలవాటు పడి ఉండటంతో అతని మైండ్ పూర్తిగా పిచ్చి ఆలోచనతో నిండిపోయింది. ఎప్పటి నుంచో కుమార్తెను వక్రబుద్ధితో చూసే నరేష్... ఈనెల 7న ఉదయం కట్టెల కోసం తీసుకెళ్లి బలత్కరించబోయాడు. తండ్రి చేసిన పాడుపనికి చిన్నారి ఆశ్చర్యపోయింది. తేరుకొని కేకలు వేసింది. అక్కడి బయటపడేందుకు పారిపోయింది. తన విస్వరూపం కుమార్తెకు తెలిసిపోయిందని... భార్యతోపాటు బంధువులందరికీ చెప్పేస్తుందని గ్రహించిన నరేష్ ఆమెను హతమార్చాడు. పారిపోతున్న కుమార్తెను గట్టిగా పట్టుకున్నాడు. ముఖంపై కొట్టాడు. తండ్రి కొట్టిన దెబ్బలకు మూర్ఛపోయిన చిన్నారిపై బండరాయితో బాది ప్రాణాలు తీశాడు. మృతదేహాన్ని చెట్ల పొదల్లో పడేసి ఏమీ తెలియనట్టు ఇంటికి వచ్చేశాడు. సాయంత్రానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్కూల్ వెళ్లాలని బలవంతం చేయడంతో తన కుమార్తె ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ దిశగానే కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు సాగుతుండగానే రోజూ వెళ్లి డెడ్‌బాడీని చూసి వచ్చేవాడు. ఇటు పోలీసు స్టేషన్‌కు వచ్చి తన కుమార్తె ఎక్కడుంది ఏం చేస్తున్నారు వెతకడం లేదంటూ పోలీసులపై ఫైర్ అయ్యేవాడు. ఇంతలో మియాపూర్ పరిధిలోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో చిన్నారి డెడ్‌బాడీ ఒకటి ఉందని పోలీసులకు సమాచారం వచ్చింది. వెళ్లి చూస్తే అది నరేష్ కుమార్తెదే. కుటుంబ సభ్యులు కూడా గుర్తించారు. ఆ ప్రాంతంలో సీసీ టీవీఫుటేజ్ చెక్ చేస్తే నరేష్ అసలు స్వరూపం బయటపడింది. ఆ రోజు నరేష్ తన కుమార్తెతో బైక్‌పై వెళ్లి తర్వాత ఒక్కడే రావడాన్ని పోలీసులు గుర్తించారు.

# ఏ అంటే అమరావతి, పో అంటే పోలవరం

**విజయవాడ:** ఏపీ అంటే అమరావతి, పోలవరం అని.. రాజధాని అంటే ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదని సీఎం చంద్రబాబు అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరూ ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతోనే అమరావతిలో రాజధాని నిర్మాణం చేపట్టామని చెప్పారు. పోలవరం పూర్తైతే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. రాజధాని అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి చిరునామా. ఆ తర్వాత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంస పాలన చూశాం. రాజకీయాలకు పనికిరాని, అర్హత లేని వ్యక్తి సీఎం అయితే ఎలా ఉంటుందో గత ఐదేళ్లలో ప్రత్యక్షంగా చూశాం. అందుకే జగన్ లాంటి ముఖ్యమంత్రి మనకు అవసరం లేదని ప్రజలు తిప్పికొట్టారు. ఇటీవల ఎన్నికల్లో కూటమికి కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టారు. వైసీపీ 11 సీట్లకే పరిమితమైంది. వైసీపీ హయాంలో అమరావతి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. 1631 రోజులు ఆందోళన చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అపార నమ్మకంతో ఆ పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు.' అని చంద్రబాబు అన్నారు.పోలవరం రాష్ట్రానికి వరమని.. కానీ వైసీపీ పాలనలో పోలవరం అది శాపంగా మారిందని చంద్రబాబు విమర్శించారు. 'పోలవరం పూర్తైతే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టును గోదారిలో కలిపేసింది. కేంద్ర నిధులతో పోలవరాన్ని కట్టి, నధుల అనుసంధానం వంటి విధానాలు, ఇక్కడి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. జగన్ పాలన ప్రజావేదిక కూల్చివేతతోనే ప్రారంభమైంది. వైసీపీ పాలనలో అమరావతిలోని నమూనాలను కొన్ని అల్లరిమూకలు ధ్వంసం చేశాయి. ఇక్కడి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్డు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అక్కడే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ అలానే నిలిచిపోయాయి. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉండాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. కేంద్ర ప్రోత్సాహంతో రాష్ట్రంలోని 11 కేంద్రీయ విద్యా సంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధికి స్పష్టమైన విధానం ప్రకటించాం.' అని వివరించారు.'వైసీపీ ప్రభుత్వం 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడింది. అమరావతి బ్రాండ్ దెబ్బతీయాలని చూశారు. విషం చిమ్మి సింగపూర్ కన్సార్టియం తరిమేశారు. స్వచ్ఛందంగా రైతులు భూములిస్తే ఎన్నో అవమానాలకు గురి చేశారు. రాజధాని ఏదీ అని చెప్పుకోలేని దుస్థితికి తీసుకొచ్చారు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలి. కర్నూలును ఆధునిక నగరంగా తయారుచేయాలి. రుషికొండను నాశనం చేశారు. ఎన్నో అప్పులు చేశారు. ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. గత సీఎంలు అభివృద్ధి చేశారు. జగన్‌లా ఎవరూ చేయలేదు.' అని సీఎం చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం, జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**ప్రజావేదిక నుంచి యాత్ర**

ఏపీ సీఎం చంద్రబాబు గురువారం అమరావతిలో పర్యటిస్తున్నారు. ఉండవల్లి ప్రజావేదిక నుంచి పర్యటన ప్రారంభించిన ఆయన.. జగన్ ప్రభుత్వం కూల్చేసిన ప్రజావేదిక శిథిలాలను పరిశీలించారు. ఉద్దండరాయుని భూమి పూజ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అక్కడ చంద్రబాబు మోకాళ్లపై కూర్చుని సాష్టాంగ నమస్కారం చేశారు. అనంతరం రాజధాని నిర్మాణాలను పరిశీలించనున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్, అసంపూర్తిగా మిగిలిన అఖిల భారత సర్వీస్ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాన్ని పరిశీలిస్తారు. ఐకానిక్ నిర్మాణాల కోసం గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు మొదలుపెట్టిన ప్రాంతాలనూ పరిశీలిస్తారు. కాగా, వైసీపీ హయాంలో 3 రాజధానుల పేరుతో ఈ ప్రాంతంలో నిర్మాణాలు ఆగిపోయాయి. ఈ క్రమంలో వాటిని పరిశీలించి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయనున్నారు. కాగా, సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం రాజధాని అమరావతిని సందర్శిస్తున్నారు. అటు, సీఎంగా ఆయన బాధ్యతలు చేపట్టక ముందు నుంచే అధికారులు ఇక్కడ పనులు చేపట్టారు.

గరుడ వార్త



## కలెక్టర్ కు స్వాగతం పలికిన జడ్పీ చైర్ పర్సన్

**జగిత్యాల:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రసాద్ కి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపే విధంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. వారి వెంట జెడ్పీ సీఈఓ రఘువరణ్, నాయకులు దావ సురేష్ ఉన్నారు.

==========================

## నేడు మంత్రివర్గ సమావేశం ప్రధాన ఎజెండా ఇదే..

**హైదరాబాద్:** నేడు మంత్రివర్గ సమావేశం ప్రధాన ఎజెండా ఇదే... రైతు రుణమాఫీకి అర్హత నిర్ధారణే ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నేడు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఆగస్టు 15లోగా రైతు పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇదే అంశంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ.30 వేల కోట్లు అవసరమని ఆర్థిక శాఖ ప్రతిపాదించడంతో, అందుకు అవసరమైన నిధుల సేకరణ, విధి విధానాల రూపకల్పనపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది

=========================

### ఆడుదాం ఆంధ్రాలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు: రోజా

**అమరావతి:** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై టీడీపీ బురద జల్లుతోందని మాజీమంత్రి రోజా మండిపడ్డారు. తాడేపల్లిలో ఆమె మాట్లాడుతూ. ఆడుదాం ఆంధ్రా ఖర్చు రూ.100 కోట్లు అయితే, స్కామ్ జరిగింది రూ.100 కోట్లు అని టీడీపీ నేతలు చెబుతున్నారు. స్కామ్ ఇలా కూడా అవుతుందా.? క్రీడాకారులకు ఇచ్చిన నగదు బహుమతులు గుర్తు లేవా.? నేను, సిద్దార్థ్ అవినీతి చేశామనడం హాస్యాస్పదమే అవుతుంది అని అన్నారు.

================================

### టార్గెట్ చేసినా భయపడేదే లేదు: కొడాలి నాని

ఎవరిని టార్గెట్ చేసినా భయపడేది లేదన్నారు మాజీ మంత్రి కొడాలి నాని. చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయరన్నారు. రుషికొండ లోని భవనలు జగన్ నివాశాలు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని. ముష్టి ఫర్నిచర్ కోసం ఏంటి రాద్ధాంతం అంటూ మండిపడ్డారు.

==============================

## సీఎం పదవికి అర్హత లేని వ్యక్తి జగన్ : చంద్రబాబు

**అమరావతి:** ఏపీ ప్రజలందరి చిరునామా అని సీఎం చంద్రబాబు అన్నారు. అలాంటి రాజధానిని వైసీపీ ప్రభుత్వం అతలాకుతలం చేసిందని దుయ్యబట్టారు.'జీవనాడి పోలవరాన్ని నిర్వీర్యం చేశారు. పోలవరం పూర్తి చేసి, కొంత నదులు అనుసంధానం చేసుంటే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరందేది. అర్హత లేని వ్యక్తి సీఎం పదవిలో ఉంటే ఎంత విధ్వంసం జరుగుతుందో ఐదేళ్లు చూశాం. అందుకే జగన్ లాంటి సీఎం అవసరం లేదని ప్రజలు విసిరికొట్టారు' అని అన్నారు.

=======================

### కొలిమిగుండ్లలో రెవెన్యూ దినోత్సవం... - పాల్గొన్న తహసిల్దార్ సునీత బాయి.

**కొలిమిగుండ్ల:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని తాహసిల్దారు సునీత భాయి, వీఆర్వోలు రాజకీయ నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సునీత బాయి మాట్లాడుతూ రెవెన్యూ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం అని ఏ సమస్య పరిష్కారం కావాలన్నా రెవెన్యూ తోనే సాధ్యమని ఆమె అన్నారు. అనంతరం తహసిల్దార్ సునీత బాయిని, మహిళ వీఆర్వోలు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, ప్రసాద్ రెడ్డి, నారాయణరెడ్డి, ఏఎస్ఓ భాస్కర్ రెడ్డి,కాయల రామ్మోహన్, రామసుబ్బయ్య, సుబ్బరాయుడు, గూడుబాయి, టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, చిన్నపరెడ్డి, నరసింహులు, సీతారామయ్య, నరేంద్ర, బత్తూరి శీను, తదితరులు పాల్గొన్నారు.

=====================

### బుర్కా వేసుకొచ్చి సీసీటివి ఫుటేజ్.. - బంగారం షాపు యజమానిపై కత్తితో దాడి చేసిన దుండగులు

**మేడ్చల్:** మేడ్చల్ పట్టణంలోని జగదాంబ బంగారం షాపుకు ఇద్దరు దుండగులు బుర్కా వేసుకుని వచ్చి. కత్తితో షాపు యజమాని మెడ కింద పొడిచి బంగారం ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలిస్తున్నారు.

===================

### రైలు బోగీల్లో మంటలు

**హైదరాబాద్:** సికింద్రాబాద్ మెట్టుగూడ వద్ద గురువారం ఉదయం రెండు రైలు బోగీల్లో మంటలు చెలరేగాయి. ఆలుగడ్డ బావి వద్ద ఆగి ఉన్న స్పేర్ కోచ్‌ల్లో ఒక్కసారిగా మంటలు రాగా చుట్టూ పొగలు అలుముకున్నాయి. దీంతో ఏం జరుగుతుందో అర్థం కాక స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. నిలిచి ఉన్న బోగీల నుంచి మంటలు వస్తున్నట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. వాషింగ్‌కు వెళ్లి ప్లాట్ ఫాంపైకి వస్తున్న అదనపు ఏసీ బోగీల్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించినట్లు గుర్తించారు. ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఆరా తీశారు. అయితే, బోగీల్లో షార్ట్ సర్క్యూట్‌కు గల కారణాలేంటి అనే దానిపై విచారణ చేస్తున్నారు. బోగీలో మంటలు చెలరేగిన ముందు క్లీనింగ్ సిబ్బంది ఎవరు ఉన్నారనే దానిపై ఆరా తీస్తున్నారు.

# జి7 సదస్సు పర్యవసానాలు....!




ఇటలీలోని అపూలియాలో 2024 జూన్ 13-15 తేదీలలో జరిగిన జి7 యాభయ్యవ శిఖరాగ్ర వార్షిక సమావేశ తీరుతెన్నులు, పరిణామాలు, పర్యవసానాల గురించి చర్చ జరుగుతున్నది. ఈ సమావేశాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా భారత ప్రధాని నరేంద్రమోడీతో సహా పన్నెండు దేశాధినేతలను, ఆఫ్రికా యూనియన్ ప్రతినిధిని ఆహ్వానించారు. ఇలాంటి వేదికలన్నింటా పూసల్లో దారంలా ప్రపంచ దేశాల బలాబలాల సమీకరణ లక్ష్యం ఉంటుంది. ధనిక దేశాలు తమకు సవాలు విసురుతున్న చైనా, రష్యాలను దెబ్బ తీసేందుకుగాను వర్ధమాన, పేద దేశాలను తమ వైపు తిప్పుకొనేందుకు అపూలియాలో గట్టి ప్రయత్నమే చేసినా ఫలితం ఏమిటన్నది ప్రశ్నార్థకమే. అనేక అంశాల మీద ఈ కూటమి ఒక ప్రకటన చేసినప్పటికీ దానిలో ప్రధానమైన వాటిని చూద్దాం. ఆతిథ్యం ఇచ్చిన దేశం తనకు నచ్చిన, తాను మెచ్చిన వారిని ప్రత్యేకంగా ఆహ్వానిస్తుంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆహ్వానం మేరకు అల్జీరియా, అర్జెంటీనా, బ్రెజిల్, భారత్, జోర్డాన్, కెన్యా, మారిటేనియా, ఆఫ్రికన్ యూనియన్, ట్యునీసియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, వాటికన్ నగరం నుంచి అధిపతులు వచ్చారు. ప్రపంచంలో రెండవ పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా, రష్యా దేశాలకు ఆహ్వానం లేనప్పటికీ మూడు రోజుల సమావేశాలు వాటి నామజపంతోనే ముగిశాయంటే అతిశయోక్తి కాదు. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు కారణం చైనా అని నెపం నెట్టేందుకు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు పశ్చిమ దేశాలు చూస్తున్నాయి. చైనాను దెబ్బతీసేందుకు మిత్రదేశాలను అమెరికా ఎలా కూడగడుతున్నదో తనను తాను రక్షించుకొనేందుకు బీజింగ్ కూడా అదే చేయనుందని వేరే చెప్పనవసరం లేదు. "ఆరుగురు అసమర్థులు మరియు జార్జియా మెలోనీ 2024 జి7 తరగతిలో కూడిక " అన్న శీర్షికతో పొలిటికో పత్రిక ఒక బలహీన సమావేశం అంటూ విశ్లేషణ రాసింది. ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో పచ్చి మితవాద పార్టీలు బలపడటంతో ఫ్రెంచి అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఏకంగా పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు వెళ్లాడు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ కూడా అంతకు ముందే అదే పని చేశాడు. జర్మనీ ఛాన్సలర్ షుల్జ్ కూడా చావు దెబ్బతిన్నాడు, ఎప్పుడైనా అదేపని చేయవచ్చు. తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ పదవి నుంచి తప్పుకోనున్నట్లు బహిరంగంగానే ప్రకటించాడు. జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా పలుకుబడి అధ్వాన్నంగా ఉంది. అమెరికా ఎన్నికల్లో జో బైడెన్ తిరిగి అధికారానికి రావటం అనుమానమే. ఇలాంటి వాటన్నింటినీ మూసిపెట్టేందుకు రష్యాతో పాటు చైనాను కూడా బూచిగా చూపేందుకు కసరత్తు చేశారు. ఉక్రెయిన్-రష్యా వివాదం ప్రధాన అంశంగా ముందుకు వచ్చింది. అయితే దాన్ని పరిష్కరించటానికి బదులు మరింత ఎగదోసేదిగా కనిపించింది. ఈ సమావేశం ఫలితాలు, పర్యవసానాల విషయానికి వస్తే ఇప్పటికే దగ్గరైన చైనా-రష్యాలను మరింత దగ్గరగా చేసేందుకు దోహదం చేసిందని చెప్పవచ్చు. ఉక్రెయిన్ యుద్ధంలో చైనా ఆయుధాలను రష్యాకు సరఫరా చేయటం లేదు. కానీ వాటిని ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, సామర్థ్యాన్ని సమకూరుస్తున్నది. కాబట్టి నిజానికి అది రష్యాకు సాయం చేయటమే అని జో బైడెన్ విలేకర్ల సమావేశంలో చెప్పాడు. రష్యా యుద్ధ యంత్రాంగ రక్షకురాలిగా చిత్రించటం తప్ప మరొకటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా చైనా మీద సాగిస్తున్న విమర్శ మరింత పదును తేలింది. గత రెండు సమావేశాల్లో చైనా పాత్ర గురించి దాదాపు లేవనెత్తలేదని, ఉక్రెయిన్‌పై వ్లదిమిర్ పుతిన్ అణ్వాయుధాన్ని పేల్చుతారన్న భయాలు తలెత్తినపుడు సీ జిన్‌పింగ్ అంత దాకా పోనివ్వని నియంత్రణ శక్తిగా భావించారని, ఈసారి దానికి భిన్నంగా సమావేశ ప్రకటన ప్రారంభమైందని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది. రష్యా యుద్ధ యంత్రాంగానికి వస్తు సరఫరా చేస్తున్న చైనా, మూడవ పక్ష దేశాల సంస్థలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవటం కొనసాగిస్తామని ప్రకటనలో పేర్కొన్నట్లు ఉటంకించింది. గత సమావేశాల్లో వాతావరణ ప్రతికూల మార్పులను అడ్డుకొనేందుకు, ఉగ్రవాదం, అణ్వాయుధ నిరోధం కోసం చైనాతో చేతులు కలుపుతామంటూ మాట్లాడిన ధనిక దేశాలు ఇప్పుడు శత్రువుగా చూస్తున్నాయంటే ఆ సమస్యల పట్ల వాటి చిత్తశుద్ధి ఏమిటో స్వయంగా వెల్లడించుకున్నాయి. రోజులు గడుస్తున్న కొద్దీ సీ జిన్‌పింగ్ చైనా ఆధిపత్య లక్ష్యంతో పనిచేస్తున్నట్లు అపూలియా అంతరంగిక సమావేశంలో అభిప్రాయపడినట్లు అమెరికా అధికారి ఒకరు విలేకర్లతో చెప్పాడు. ఉక్రెయిన్ వివాదంలో చైనా పాత్ర గురించి సీ జిన్‌పింగ్ వైఖరిలో గత ఏడాది కాలంలో మార్పు వచ్చినట్లు అమెరికా ప్రచారం చేస్తున్నది. రష్యాతో అవధులు లేని భాగస్వామ్యంగా ప్రకటించినప్పటి నుంచి అది ప్రారంభమైందని ఆరోపిస్తోంది. స్విట్జర్లాండ్‌లో పశ్చిమ దేశాలు నిర్వహించిన ఉక్రెయిన్ శాంతి సదస్సులో పాల్గొనవద్దని దేశాలను నిరుత్సాహ పరచిందని కూడా ఆరోపించింది. చిత్రం ఏమిటంటే ఈ సమావేశంలో భాగస్వామిగా ఉన్న మన దేశం సమావేశ ప్రకటనను ఆమోదించటానికి తిరస్కరించింది. దీని వెనుక కూడా చైనా హస్తం ఉందని చెప్పగలరా? చైనా మీద వ్యతిరేకతను పెంచేందుకు చేయని తప్పుడు ప్రచారం లేదు. అవసరమైనపుడు అమెరికా, ఐరోపా దేశాలలోని అన్నిరకాల వ్యవస్థలను పని చేయకుండా చేసేందుకు వాటిలో కంప్యూటర్ వైరస్‌లను పెట్టి సిద్ధంగా ఉంచిందని అమెరికా ఆరోపించింది. దీనికి "ఓల్ట్ టైఫూన్ " అనే పేరు పెట్టారు. దీని ప్రకారం విద్యుత్, నీరు, రేవుల వంటి వ్యవస్థలను అమెరికా, దాని మిత్ర దేశాలలో పని చేయకుండా చేసేందుకు చైనా ఒక ప్రోగ్రామ్‌ను రూపొందించి సదరు వ్యవస్థలలో ప్రవేశ పెట్టినట్లు ప్రచారం చేస్తున్నారు. ఐ.టి, అన్ని రకాల సాంకేతిక రంగాలలో తమకు మించిన వారు లేరని విర్రవీగుతున్న పశ్చిమ దేశాలు తమ వ్యవస్థలకు రక్షణ ఏర్పాట్లు చేసుకోలేనంత అసమర్థంగా ఉన్నాయా? అంటే ఎవరూ నమ్మరు. చైనాను బూచిగా చూపి జనంలో దిగజారుతున్న తమ పలుకుబడిని నిలుపుకొనేందుకు, ఆర్థిక వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకు ఒక మైండ్ గేమ్ తప్ప మరొకటి కాదు. ఒకవేళ బలవంతంగా తైవాన్ విలీనానికి చైనా పూనుకుంటే అక్కడి చిప్స్ తయారీ కేంద్రాలను పేల్చివేస్తామని అమెరికా బెదిరించిన సంగతి తెలిసిందే. అందువలన ఒకవేళ నిజంగా చైనా అలాంటి వైరస్‌ను చొప్పించిందంటే దెబ్బకు దెబ్బ తీసే జాగ్రత్త అని అర్థం చేసుకోవాలి. అవసరానికి మించి చైనా ఉత్పత్తులు చేస్తున్నదనే ప్రచారం కూడా పెద్ద ఎత్తున పశ్చిమ దేశాలు చేస్తున్నాయి. చైనా నిబంధనలను ఉల్లంఘిస్తున్నది అనుకుంటే ప్రపంచ వాణిజ్య సంస్థలో ఫిర్యాదు చేయవచ్చు. అమెరికా, ఐరోపా యూనియన్ కూడా చైనా ఉత్పత్తుల మీద దిగుమతి పన్నులను పెంచి రక్షణాత్మక చర్యలు తీసుకొని కూడా గగ్గోలు పెడుతున్నాయి. తమ బలహీనతలను కప్పిపుచ్చుకొనేందుకు తమ మీద నిందలు వేస్తున్నట్లు చైనా విమర్శిస్తున్నది. ఇక భారత్ ఈ కూటమి సభ్యదేశంగా చేరనుందనే భావం కల్పిస్తూ కొందరు విశ్లేషణలు చేస్తున్నారు. ఏ ఒక్క దేశమూ ఈ గ్రూపును విస్తరించే ప్రతిపాదనలు ముందుకు తేలేదు. ఒకవేళ విస్తరించినా మన దేశాన్ని చేర్చుకుంటారన్నది సందేహమే. ఆ గ్రూపులోని ఐదు దేశాల జిడిపి కంటే మనది ఎక్కువగా ఉన్నది తప్ప ధనిక దేశ వర్గీకరణకు ఎంతో దూరంలో ఉంది. యాభై ఏళ్లుగా ఉన్న ఆ బృందం ప్రపంచ పరిణామాలను నియంత్రించటంలో నానాటికీ బలహీన పడుతున్న తరుణంలో మన దేశం చేరినంత మాత్రాన మన జనానికి ఒరిగేదేమిటి? ఒకవేళ నిజంగా చేరితే చైనా, రష్యాలతో ఒక శత్రు కూటమిగా మన దేశం కూడా లడాయికి దిగటమే. అటువంటి దుస్సాహసానికి నరేంద్ర మోడీ పాల్పడతారా?

# కౌంటింగ్ అవకతవకలు యాదృచ్ఛికమా....?



ఎన్నికల సంఘం ఫలితాల విడుదల చేయడంలో జరిగిన జాప్యానికి విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఆ విషయం అలా ఉండగా! వెల్లడైన ఓట్ల ఫలితాలలో అనుసరించిన పద్ధతులు ముఖ్యంగా మొత్తం లెక్కించిన ఓట్లు, పోలైన ఓట్ల మధ్య తేడాలు ఉండటంతో ఫలితాలు అధికార, ప్రతి పక్ష సభ్యుల గెలుపు, ఓటములను ప్రభావితం చేశాయి. ఈ ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయి అన్న ఆరోపణల చాలా బలంగా సోషల్ మీడియాలో గుప్పుమన్నాయి. కౌంటింగ్‌కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో గణాంకాలను ఉటంకిస్తూ న్యూస్ వెబ్‌సైట్‌లో ఇండిపెండెంట్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ 'ది వైర్' లో తాజాగా ప్రచురితమైన ఓ ఆర్టికల్ ఇప్పుడు సంచలనంగా మారింది. చాలా నియోజక వర్గాలలో ఇవిఎంలలో పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆ ఆర్టికల్ ఆధార సహితంగా పేర్కొంది. భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలలో ఒకటి. ఇక్కడ జరిగే ఎన్నికలను యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. అధికారంలో ఏ పార్టీ ఉండాలి? ఏ పార్టీ ప్రతిపక్షంలో ఉండాలో ఎన్నికల ద్వారానే ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. అయితే ఈ ఎన్నికలను వంద శాతం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించే గురుతర బాధ్యత భారత ఎన్నికల సంఘం (సిఇసి) పై ఉంది. ఇంత పెద్ద దేశానికి ప్రశాంతంగా, విమర్శలకు అతీతంగా ఎన్నికల నిర్వాహించడం మామూలు విషయం కాదు. 1950 నుండి మొన్న జరిగిన (2024) ఎన్నికల వరకు అక్కడక్కడ చిన్నపాటి చెదురుమదురు సంఘటనలు మినహా మొత్తానికి మన ఎన్నికల సంఘం అతి సమర్ధవంతంగా ఎ్నకలు నిర్వహించింది. అయితే ఎన్నికల ముందు అధికార, ప్రతిపక్షాలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ పరస్పరం నిందలు, ఆరోపణలు చేసుకోవటం మామూలే. ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసుకోవడం కూడా సహజమే. ఈ సారి మొత్తం 7 దఫాలుగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధికార పక్ష నాయకుడు మోడీజీ కొంత శ్రుతిమించి ఒక మతాన్ని టార్గెట్ చేసి, పలు ఎన్నికల సభలలో హేట్ స్పీచ్‌లు ఇచ్చారు అన్నవిపక్షాల ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు జాతీయ, అంతర్జాతీయ మీడియా విశ్వవ్యాప్తం చేశాయి. అయితే మన ఎన్నికల సంఘం ఈ తీవ్రమైన ఆరోపణలను పెద్దగా పట్టించుకోలేదు. అలాగే లోక్‌సభ ఎన్నికల్లో ఇవిఎంల వాడకంపై పలు అనుమానాలను వ్యక్తం చేశాయి. అందుకు అనుగుణంగా విపక్షాలు నిరసన దీక్షలు చేశారు. సుప్రీం కోర్టులో కేసులు వేశారు. సుప్రీం కోర్టు, ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను తోసిపుచ్చాయి. మొదట వెల్లడించిన పోలైన ఎన్నికల శాతానికి, ఆ తరువాత కొన్ని రోజులు అసాధారణంగా సమయం తీసుకొని ప్రకటించిన పోలింగ్ శాతాలలో భారీగా వ్యత్యా సం ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల సంఘం ఫలితాల విడుదల చేయడంలో జరిగిన జాప్యానికి విమర్శలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఆ విషయం అలా ఉండగా! వెల్లడైన ఓట్ల ఫలితాలలో అనుసరించిన పద్ధతులు ముఖ్యంగా మొత్తం లెక్కించిన ఓట్లు, పోలైన ఓట్ల మధ్య తేడాలు ఉండటంతో ఫలితాలు అధికార, ప్రతి పక్ష సభ్యుల గెలుపు, ఓటములను ప్రభావితం చేశాయి. ఈ ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయి అన్న ఆరోపణల చాలా బలంగా సోషల్ మీడియాలో గుప్పుమన్నాయి. కౌంటింగ్‌కు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్‌లో గణాంకాలను ఉటంకిస్తూ న్యూస్ వెబ్‌సైట్‌లో ఇండిపెండెంట్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ 'ది వైర్' లో తాజాగా ప్రచురితమైన ఓ ఆర్టికల్ ఇప్పుడు సంచలనగా మారింది. చాలా నియోజకవర్గాలలో ఇవిఎంలలో పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆ ఆర్టికల్ ఆధార సహితంగా పేర్కొంది. 543 నియోజక వర్గాలకుగాను డామన్ డయ్యూ, లక్షదీవ్, కేరళలో అట్టింగల్ మినహా దాదాపు అన్ని స్థానాల్లో వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని ఆ ఆర్టికల్‌లో పూనమ్ అగర్వాల్ ఆరోపించారు. పోలైన ఓట్లకు, లెక్కించని ఓట్లకు లెక్క సరిపోవడం లేదని పరిశీలనలో తెలింది. ఏకంగా 140కి పైగా లోక్‌సభ నియోజకవర్గాలలో ఇవిఎంలలో పోలైన ఓట్ల కంటే, లెక్కించిన ఓట్లు అధికంగా ఉన్నాయని ఈ వ్యత్యాసం 2 ఓట్ల నుంచి 3,811 ఓట్ల వరకు ఉంటుందని పూనం అగర్వాల్ తన ఆర్టికల్‌లో పేర్కొన్నారు. అదే విధంగా ఇవిఎంలలో పోలైన ఓట్ల కంటే తక్కువగా ఓట్లు లెక్కించిన నియోజకవర్గాలు కూడా అధిక సంఖ్యలో ఉన్నాయని ఆమె చెప్పారు. కొన్ని నియోజక వర్గాల్లో పోలైన ఓట్లు, లెక్కింపు మధ్య 2 ఓట్ల తేడా ఉన్నదని అగర్వాల్ పేర్కొన్నారు. ఆయా స్థానాల్లో చాలా తక్కువ మార్జిన్‌తో గెలుపు, ఓటమి నిర్ణయం జరిగిందని వెల్లడించారు. ఉదా? వాయువ్య ముంబై (మహారాష్ట్ర)లో 9,51,580 ఇవిఎంలలో ఓట్లు పోలవగా, 9,51,582 ఓట్లు లెక్కించారు. అంటే 2 ఓట్లు అధికంగా లెక్కించారు. ఈ స్థానంలో శివసేన (షిండే) వర్గం అభ్యర్థి కేవలం 48 ఓట్ల తేడాతో గెలిచారు. అలాగే జైపూర్ రూరల్ (రాజస్థాన్) 12,38,818 ఓట్లు పోలవగా, 12,37,966 ఓట్ల ను లెక్కించారు. ఇక్కడ 852 ఓట్ల తేడా కనిపిస్తుంది. ఇక్కడ బిజెపి అభ్యర్థి 1,615 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కంకేర్ (చత్తీస్‌గఢ్) లో ఇక్కడ 12,61,103 ఇవిఎం ఓట్లు పోలవగా, 12,60,153 మాత్రమే లెక్కించారు. అంటే 950 ఓట్లు కౌంటింగ్‌లోకి రాలేదు. ఇక్కడ బిజెపి అభ్యర్థి 1,884 ఓట్ల తేడాతో గెలిచారు. ఫారూకాబాద్ (యుపి)లో 10,32,244 ఇవిఎం ఓట్ల పోలవగా, 10,31,784 మాత్రమే లెక్కించారు. 460 ఓట్లను లెక్కించలేదు. ఇక్కడ బిజెపి అభ్యర్థి 2,678 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

# అమెరికాలో కాల్పులు.. భారత సంతతి మహిళ మృతి




అమెరికా న్యూజెర్సీలోని మిడిల్‌సెక్స్ కౌంటీలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో భారత సంతతి మహిళ మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నెల 14న ఈ ఘటన జరగగా తాజాగా పోలీసులు వివరాలు వెల్లడించారు. న్యూజెర్సీ రాష్ట్రంలోని మిడిల్ సెక్స్ కౌంటీలో ఇద్దరు మహిళలపై ఓ యువకుడు కాల్పులు జరిపాడు. దీంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులిద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలోనే పరిస్థితి విషమించి జస్వీత్ కౌర్(29) అనే మహిళ ప్రాణాలు కోల్పోగా..ఆమె సోదరి గగన్ దీప్ కౌర్ పరిస్థితి విషమంగా ఉంది. ఘటన అనంతరం నిందితుడు గౌరవ్ గిల్‌ను పోలీసులు అరెస్టు చేశారు.కాగా, హత్యకు గురైన జస్వీత్ కౌర్, గాయపడిన గగన్ దీప్ కౌర్‌లు భారత్‌లోని పంజాబ్‌కు చెందిన వారు. వీరిద్దరూ ఐదేళ్ల క్రితం అమెరికా వెళ్లారు. జస్వీత్ కౌర్ భర్తతో నివాసముంటూ అమెజాన్‌లో పనిచేస్తోంది. మరోవైపు నిందితుడు కూడా పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. గగన్ దీప్ కౌర్, నిందితుడికి ఇండియాలోనే పరిచయం ఉన్నట్టు సమాచారం. అయితే కాల్పులు జరపడానికి గల కారణాలు తెలియరాలేదు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు న్యూ జెర్సీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ కార్యాలయం స్పందించింది. 'న్యూజెర్సీలోని కార్టరేట్ రూజ్‌వెల్ట్ ఏవ్‌లో జరిగిన కాల్పుల్లో జస్వీర్ కౌర్ మరణించడం, గగన్‌దీప్ కౌర్‌కి తీవ్ర గాయాలు కావడం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డాం. జస్వీత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. కేసును సమగ్రంగా విచారించడానికి న్యూయార్క్ పోలీసులతో టచ్ లో ఉన్నాం' అని ఎక్స్ లో పోస్ట్ చేసింది.

## నీట్ వివాదంపై మౌనంగా ఎందుకున్నారు..?



**న్యూఢిల్లీ :** నీట్ వివాదంపై మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్‌లో అవకతవకలు, పేపర్ లీకేజీపై విద్యార్థులు, విపక్షాలు ఆందోళన చేస్తున్నా ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుందని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బీహార్, గుజరాత్, జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారైనా మోడీ ఏమీ పట్టనట్టు ఎప్పటిలాగే మౌనం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు పేపర్ లీకేజీకి కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు.

## కించిత్ నిర్లక్ష్యం ఉన్నా సహించొద్దు...



న్యూఢిల్లీ: నీట్ కుంభకోణంపై సుప్రీం కోర్టు మరోసారి సీరియస్ అయింది. నిర్లక్ష్యం .001శాతం ఉన్నా అందుకుబాధ్యులైనవారిని వదలకూడదని చెప్పింది.ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని సుప్రీంకోర్టు కేంద్రప్రభుత్వాన్ని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ని ఆదేశించింది. ఈ కుంభకోణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లన్నింటినీ కలిపి జులై 8న విచారించనున్నట్లు సుప్రీం వెకేషన్ బెంచ్ ఇదివరకే తెలిపింది. నీట్ స్కాంపై దేశవ్యాపితంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పెద్దయెత్తున ఆందోళనలకు దిగుతుండడం, ఇంతవరకు అక్రమాలే జరగలేదని బుకాయిస్తూ వచ్చిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు అక్రమాలు జరిగిన మాట నిజమే కానీ, అవి చాలా చిన్నవి అంటూ మసిపూసి మారేడుకాయ చేసేందుకు యత్నిస్తున్న తరుణంలో సుప్రీం చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నీట్ పరీక్షలో కించిత్ నిర్లక్ష్యం ఉన్నా సహించరాదని సుప్రీం గట్టిగా నొక్కి చెప్పింది. ఈ విషయంలో మెతక వైఖరి ఎంతమాత్రమూ పనికిరాదని తేల్చి చెప్పింది. మంగళవారం నాడు జస్టిస్ ఎస్.వి.భట్టి ఎన్‌టిఎ తరపు న్యాయవాదులనుద్దేశించి ఇలా అన్నారు.. "మీరు (ఎన్‌టిఎ) స్పష్టమైన, ధృఢమైన వైఖరి తీసుకోవాలి. ఒకవేళ ఎక్కడన్నా తప్పు జరిగితే జరిగిందని మీరు ఒప్పుకోండి. మేం చర్యలు తీసుకుంటాం. కనీసం అప్పుడైనా మీ పనితీరు పట్ల విశ్వాసం కలుగుతుంది" అని చెప్పారు. 'వ్యవస్థను మోసం చేసి ఒక వ్యక్తి డాక్టర్ అయ్యాడనుకుందాం. ఏమవుతుంది. సమాజానికి చేటు జరుగుతుంది.' అని జస్టిస్ భట్టి వ్యాఖ్యానించారు. నీట్ పరీక్షల కోసం నిజాయితీగా లక్షలాదిమంది పిల్లలు సిద్ధమవుతూ వుంటారని, ఇలా మోసాలు జరిగితే వారి కృషి, ఆశలన్నీ భగమవుతాయని అన్నారు. ఈ పరీక్ష కోసం పిల్లలు ఎంతలా కఠోర శ్రమ చేస్తారో మనందరికీ తెలుసునని అన్నారు. ఈ కుంభకోణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లన్నింటినీ కలిపి జులై 8న విచారించనున్నట్లు సుప్రీం వెకేషన్ బెంచ్ ఇదివరకే తెలిపింది.


## 'శరద్ పవార్‌కు టచ్‌లో 19 మంది అజిత్ వర్గం ఎమ్మెల్యేలు'...!



ముంబై: లోక్‌సభ ఎన్నికల ముగిసిన తర్వాత మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణమాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్) నేత రోహిత్ పవార్ సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు.డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నేతృత్వంలోని అధికార ఎన్సీపీ నుంచి 18-19 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారనున్నారని తెలిపారు. వచ్చే వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ఆ పార్టీకి గుడ్‌బై చెబుతారన్నారు. 2023 జూలైలో ఎన్సీపీలో చీలికలు జరిగినప్పటి నుంచి అజిత్ వర్గంవైపు ఉన్న ఎమ్మెల్యేలు ఎప్పుడూ ఒక్కమాట కూడా ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, ఇతర సీనియర్ నేతలపై వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయలేదని గుర్తుచేశారు. 'అజిత్ వర్గం ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు. తమ నియోజకవర్గం అభివృద్ధి పనుల నిధుల కోసం సమావేశాల్లో పాల్గొంటారు. తర్వాత వారంతా అజిత్ వర్గం నుంచి బయటకు వచ్చేస్తారు. 18 నుంచి 19 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు శరద్‌పవార్‌తో టచ్‌లో ఉన్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత శరద్ పవార్ వర్గంలో వారంతా చేరనున్నారు'అని రోహిత్ పవార్ అన్నారు.

## అతి తీవ్రమైన వేడి గాలులు...

## హజ్ యాత్రలో 550 మంది మృతి



ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న ముస్లిం మతస్తులకు సౌదీ అరేబియాలో ఉన్న హజ్ అత్యంత పవిత్ర ప్రాంతం.ఇక్కడికి ముస్లింలు తమ జీవితంలో ఒక్కసారైన వెళ్లాలనే కోరికతో ఉంటారు. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం హజ్ యాత్ర ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు వందల సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడుతున్నారు. ముఖ్యంగా సౌదీ పూర్తిగా ఎడారి ప్రాంతం కావడంతో సగటు ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే అధిక వేడిని తట్టుకోలేక పోయిన వివిధ ప్రాంతాలకు చెందిన 550 మందికి పైగా హజ్ యాత్రికులు మృత్యువాత పడ్డారు. వారిలో అత్యధికంగా ఈజిప్షియన్ల 232 మంది ఉండగా.. 60 మంది జోర్డానియన్లు కూడా మృతి చెందారు. ప్రస్తుతం హజ్ యాత్ర కొనసాగుతున్న ప్రాంతంలో 50 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. వేల సంఖ్యలో యాత్రికులు ఒకే ప్రదేశంలో గుమిగూడటంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. ఎండ వేడి వల్ల తీవ్ర అనారోగ్యానికి గురై ఊపిరి ఆడక చనిపోయిన వారు అధికంగా ఉన్నట్లు సౌదీ ప్రభుత్వం తెలిపింది. ఇదే హజ్ యాత్రలో గత సంవత్సరం ఏకంగా 240 మంది చనిపోయినట్లు తెలిపారు.

## స్వలింగ సంపర్కుల వివాహానికి చట్టపరమైన గుర్తింపు



థాయ్‌లాండ్‌లో స్వలింగ సంపర్కుల వివాహానికి చట్టబద్ధత లభించింది. ఈ బిల్లుపై మంగళవారం థాయ్ పార్లమెంట్‌లో ఓటింగ్ జరిగింది. 152 మంది సభ్యులు సభకు హాజరుకాగా..130 మంది ఎంపీలు అనుకూలంగా, నలుగురు వ్యతిరేకంగా ఓటు వేశారు. మరికొందరు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఈ బిల్లు ఆమోదం కోసం కింగ్ మహా వజిరాలాంగ్‌కార్న్‌కి పంపిస్తారు. అక్కడ అనుమతి పొందిన తర్వాత ప్రభుత్వం గెజిట్ విడుదల చేస్తుంది. అనంతరం120 రోజుల లోపు ఈ చట్టం అమలులోకి వస్తుంది. ఆసియాలో స్వలింగ సంపర్కుల వివాహానికి చట్టబద్ధత కల్పించిన మూడో దేశంగా థాయ్‌లాండ్ నిలిచింది. అంతకుముందు తైవాన్, నేపాల్ దేశాలు కూడా దీనిని చట్టబద్ధం చేశాయి. కాగా, థాయ్‌లాండ్‌లో గే వివాహాలను చట్టబద్ధం చేయాలనే డిమాండ్ 20 ఏళ్లుగా ఉంది. ప్రస్తుతం ఈ చట్టం అమలు చేసిన తర్వాత18 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న స్వలింగ సంపర్కులు ఎవరైనా వివాహం చేసుకోవచ్చు. గతంలో ఫిబ్రవరిలో ఈ బిల్లును పార్లమెంటు ముందుంచారు. అయితే ఆ తర్వాత ఎంపీలు తిరస్కరించారు. తాజాగా థాయ్ ప్రధాని శ్రేతా తవిసిన్ చొరవతో ఎట్టకేలకు బిల్లు ఆమోదం పొందింది. చట్టాన్ని ఆమోదించడంపై ఫోర్టిఫై రైట్స్‌కు చెందిన మూక్‌దపా యాంగ్యుఎన్‌ప్రడోర్న్ స్పందించారు. ఇది న్యాయం, హుమన్ రైట్స్ విజయంగా అభివర్ణించారు.

## ఉత్తర కొరియా చేరుకున్న పుతిన్.....



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ బుధవారం తెల్లవారుజామున ఉత్తర కొరియాకు చేరుకున్నారు. ప్యాంగ్యాంగ్‌లోని విమానాశ్రయంలో దిగిన ఆయనకు నార్త్ కొరియా అధ్యక్షుడు కిమ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో కుమ్సుసాన్ స్టేట్ గెస్ట్ హౌస్‌కి వెళ్లారు. ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించడం ఇది రెండోసారి. ఈరోజు మధ్యాహ్నం కిమ్, పుతిన్‌లు సుమారు 90 నిమిషాల పాటు భేటీ కానున్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అనేక ఒప్పందాలపై ఇరు దేశాధినేతలు సంతకాలు చేయనున్నట్టు తెలుస్తోంది. అమెరికాతో ఘర్షణలు పెరుగుతున్న నేపథ్యంలో యూఎస్ ఆంక్షలను అధిగమించడానికి రెండు దేశాలు సన్నిహితంగా సహకరించుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. రష్యాకు అవసరమైన ఆయుధాల మార్పిడికి సంబంధించి సాంకేతికత బదిలీకి సంబంధించిన ఒప్పందాన్ని కుదుర్చుకోవచ్చని తెలుస్తోంది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మరిన్ని ఆయుధాలు అవసరం కాబట్టి ఈ అగ్రిమెంట్‌పైనే ఫోకస్ చేయనున్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉత్తరకొరియా రష్యాకు వేగంగా అర్థిక సాయం అందిస్తున్నట్టు ఇప్పటికే అమెరికా, దక్షిణ కొరియాలు ఆరోపిస్తున్నాయి.

## మాతృభూమిని వదులుకోం.......!

గత నెలరోజులుగా పాలస్తీనాలోని ఉత్తర గాజా నుండి దక్షిణ గాజాకు పయనమై రఫా నగరానికి చేరుకున్న వారిపై విమాన దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. నిజానికి, రఫా నగరం జనాభా కేవలం లక్షా యాభై వేలు, కానీ దాడుల భయానికి ఉత్తర దక్షిణ గాజా ప్రాంతం నుండి వచ్చి స్థిరపడిన వారి సంఖ్య పదిరెట్లు అంటే పదిహేను లక్షల వరకు చేరింది.వీరికి ఆహారం రావడం లేదు, మానవతా దృక్పథంతో ఇతర దేశాల వారు పంపిన ఆహారాన్ని రాకుండా అన్ని వైపుల నుండి దిగ్బంధం చేశారు. రఫా నగరాన్ని వదిలి వెళ్లమంటూ యూదులు బెదిరిస్తూనే ఉన్నారు. కానీ ఎవరు బెదిరించినా ఎన్ని ప్రాణాలు పోయినా చివరి క్షణం వరకు మా మాతృభూమిని కాపాడుకుంటూనే ఉంటామని అరబ్బులు శపథం చేస్తున్నారు. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయిల్‌పై చేసిన దాడి ఒక శూన్యం నుంచి అయితే పుట్టింది కాదు. ఈ చర్య కేవలం ప్రతిస్పందన మాత్రమే. ఏడున్నర దశాబ్దాలుగా ఈ తిరుగుబాటు, నరమేధం కొనసాగుతూనే ఉంది. అరబ్బులు చనిపోతూనే ఉన్నారు. ఇంత జరిగినా పాలస్తీనాకు మిగిలింది కేవలం పది శాతం నేల మాత్రమే, తొంబై శాతం భూమి యూదుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఒకప్పటి పాలస్తీనా లిబరేషన్ ఫ్రంట్ ఇప్పుడు హమాస్‌గా ఎదిగి పాలన వారి చేతిలోకి తీసుకొని తిరుగుబాటు చేస్తూనే ఉంది. వందలాది పాఠశాలలు, మరెన్నో వైద్యశాలలను కూడా వదలడం లేదు. ఆసుపత్రులను, వారి స్థావరాలుగా మార్చుకొని హమాస్ మిలిటెంట్లు యుద్ధం చేస్తున్నారంటూ, చిన్న పిల్లల దవఖానాలపై దాడులు చేస్తూ ఆసుపత్రిని అందులోని డాక్టర్లను, నర్సులను, పారామెడికల్ సిబ్బందిని చంపి వేస్తున్నారు. గ్రామాలలోని 146 అంబులెన్స్‌లను కాల్చివేశారు. నాలుగు తరాలు గడిచాయి, ఎన్నో అంతర్జాతీయ తీర్మానాలు జరిగినా, వాటిని అమలు కాకుండా అడ్డుపడిరది అమెరికాయే. ఉత్తర భూభాగంలోని గాజా ప్రాంతం ప్రజలందరినీ దక్షిణ వైపు వెళ్ళమని ఇజ్రాయిల్ ఒత్తిడి చేస్తునేవుంది. మీరు ఒప్పుకోకపోతే మిమ్మల్ని నిర్మూలిస్తామంటూ, జియోనిస్టులు' భయపెడుతూనే వున్నారు. దక్షిణ ప్రాంతంలో రఫా నగరం పరిధిలోనె చిన్నచిన్న గుడారాలుగా వేసుకొని బిక్కు బిక్కు మంటూ శరణార్థులుగా జీవిస్తున్నారు. గత 240 రోజుల దాడిలో 36,000 మంది పౌరులు చనిపోయారు. ఎనభై వేల మందికి పైగా క్షతగాత్రులు, ఇందులో పద్దెనిమిది వేల మంది పసికందులు, బాలలు, బాలికలు. కనీసం పదిహేను వేల మంది వరకు తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలు. వైద్యం అందక కొన్ని వేలమంది అమరులు అవుతున్నారు. 140 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అసువులు బాసారు. గాజా నగరం అన్ని ప్రాంతాల్లో వీరు బాంబులు వేస్తూనే ఉన్నారు. యూనివర్సిటీల పైన దాడులు చేసి అన్ని బంగాళాలను కూల్చివేశారు. మానవీయ జ్ఞాన సముపార్జనకు తావు లేకుండా చేస్తున్నారు. వందలాది పాఠశాలలు, మరెన్నో వైద్యశాలలను కూడా వదలడం లేదు. ఆసుపత్రులను, వారి స్థావరాలుగా మార్చుకొని హమాస్ మిలిటెంట్లు యుద్ధం చేస్తున్నారంటూ, చిన్న పిల్లల దవఖానాలపై దాడులు చేస్తూ ఆసుపత్రిని అందులోని డాక్టర్లను, నర్సులను, పారామెడికల్ సిబ్బందిని చంపి వేస్తున్నారు. గ్రామాలలోని 146 అంబులెన్స్‌లను కాల్చివేశారు. గాజాలో జ్ఞాన కేంద్రాలుగా ఉన్న విశ్వవిద్యాలయాలన్నింటినీ పనికట్టుకొని ధ్వంసం చేస్తున్నాయి. గాజాలోని ఇస్లామిక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సోఫియా దాడుల్లో చనిపోయారు. కొన్ని జాతుల సంపదలను నిర్మూలించాలనుకున్నారు. కెనడా దేశస్థుడైన ఒక సోషల్ సైంటిస్ట్ ప్రొఫెసర్ దీన్ని ఘోరమైన తప్పిదంగా అభివర్ణించారు. అంతేకాకుండా తొంబై మంది ప్రొఫెసర్లు, 400 మంది విద్యార్థులు కనిపించకుండా పోయారు. వీళ్ళతో పాటుగా వేలాదిమంది విద్యార్థులు తమ పై చదువులను వదులుకున్నారు. అంటే చరిత్ర నుండి పాలస్తీనా ఉనికిని లేకుండా చేయాలనుకుంటున్నారు. ఇప్పటివరకు 75 వేల టన్నులు బరువున్న బాంబులను వేసి స్త్రీలు, పిల్లలు, కొన్ని వేల మందిని కనిపించకుండా పోయేలా చేశారు. యాసర్ అరాఫత్ నాయకత్వంలో గతంలో చేసుకున్న ఒప్పందాలన్నింటిని నిర్వీర్యం చేసి, ఏకరాజ్య సిద్ధాంతం తీసుకురావాలని అమెరికా, ఇజ్రాయిల్ భావిస్తున్నాయి. గాజా, రఫా మీద దాడులను అమెరికా సమర్థిస్తుంది. తదనంతరం హామాస్‌ను లేకుండా చేయవచ్చు అనేది ఇజ్రాయిల్ వ్యూహం. కాని, ఐక్యరాజ్యసమితితోపాటు, మనం కూడా ఈ మారణ కాండను చూస్తూ ఊరుకుందామా, మనం ప్రేక్షకులుగా మిగిలిపోదామా! ఈ విషాదకర పరిస్థితులను అందరం కూడా ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది. ఇజ్రాయిల్ దృక్పథంలో మార్పులు రావడం లేదు. 140 కోట్ల జనాభాతో ఉన్నతమైన ప్రజాస్వామిక భారతదేశం తటస్థ వైఖరితోనే ఉంటోంది. నరమేధం అపడంలో భారత్ పెద్దన్న పాత్ర పోషించాలి, దక్షిణాసియాలో జియోనిస్టులను సమర్థిస్తున్న దేశాల పాలకులు సంఖ్య పెరుగుతోంది, కానీ శాంతి కావాలి ఆయుధాలు, యుద్ధాలు ఆగాలి అని ప్రజలు స్పష్టంగా తెలుసుకున్నారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ రెండు రాజ్యాలూ ఉండాలని, శాంతియుతంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కూడా శాంతియుత పరిస్థితుల పునరుద్ధరణకు ప్రయత్నించాలి. 76 ఏళ్ల యుద్ధం పరిసమాప్తి కావాలి, యుద్ధం నిలువరించేలా చేయాలి, పాలస్తీనా ప్రజల పునరావాసం పట్ల, సాటి మానవాళి పట్ల మానవులుగా మన వంతు కర్తవ్యాలను చేపట్టాలి. వందలాది పాఠశాలలు, మరెన్నో వైద్యశాలలను కూడా వదలడం లేదు. ఆసుపత్రులను, వారి స్థావరాలుగా మార్చుకొని హమాస్ మిలిటెంట్లు యుద్ధం చేస్తున్నారంటూ, చిన్న పిల్లల దవఖానాలపై దాడులు చేస్తూ ఆసుపత్రిని అందులోని డాక్టర్లను, నర్సులను, పారామెడికల్ సిబ్బందిని చంపి వేస్తున్నారు. గ్రామాలలోని 146 అంబులెన్స్‌లను కాల్చివేశారు.

# వేసవిలో జలుబు చేసిందా........




దగ్గు లేదా జలుబు అనేవి వస్తే వెంటనే తగ్గిపోవు. కొన్ని వారాలు.. ఒక్కోసారి నెల కూడా ఉంటుంది. అయితే కొంతమంది వేసవి కాలంలో కూడా ఈ సమస్యను ఎదుర్కొంటారు. అయితే, చలికాలంలో మనం ఏదైనా చల్లగా తింటే, జలుబు, దగ్గు లేదా జ్వరంతో బాధపడుతాము. కానీ ఈ వేసవిలో జలుబు, దగ్గు రావడం వింతగా అనిపిస్తుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో ప్రతి ఒక్కరూ చల్లటి వస్తువులే కావాలని కోరుకుంటారు. ఈ సీజన్‌లో అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని తాకడం వల్ల కూడా మీ ఆరోగ్యం పాడువుతుంది. వేసవిలో జలుబు, దగ్గు రావడానికి అనేక కారణాలు ఉండవచ్చు. వేసవి కాలంలో చాలా మంది ఏసీ గదుల్లోనే ఉండేందుకు ఇష్టపడతారు. కానీ ఎక్కువ సేపు ఏసీ రూమ్‌లో ఉండడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. దీని వల్ల మీరు అనారోగ్యానికి గురవుతారు. ఈ సీజన్‌లో బయటి నుంచి వచ్చిన వెంటనే రిఫ్రిజిరేటర్‌లోని నీటిని తాగితే జలుబు, దగ్గు వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనితో పాటు, వేడి లేదా చల్లటి ఆహార పదార్థాలు తినడం కూడా హానికరం. అయితే ఈ సమస్యకు కొందరు మందులు వాడుతుంటే మరికొందరు ఇంటి నివారణలను నమ్ముతారు. మీరు కూడా వేసవి కాలంలో జలుబు, దగ్గు సమస్యతో పోరాడుతున్నట్లయితే ఈ కథనం మీకు ఉపయోగకరంగా ఉంటుంది. 1.తులసి కషాయం: జలుబు విషయంలో తులసిని ఉపయోగించడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. తులసిలోని ఆయుర్వేద గుణాలు జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతాయి. దీని కోసం మీరు ప్రతిరోజూ ఉదయం 4-5 తులసి ఆకులను కడిగి తినవచ్చు. ఇది కాకుండా, మీరు తులసి టీని కూడా త్రాగవచ్చు లేదా నీళ్లలో మరిగించి తాగవచ్చు. 2. లికోరైస్: జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి విముక్తి పొందడానికి లికోరైస్ దివ్యౌషధంగా పరిగణించబడుతుంది. మీరు ప్రతిరోజూ ఉదయం ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా లైకోరైస్ పొడిని కలిపి త్రాగవచ్చు. ఇది మీకు జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది కాకుండా, మీరు లికోరైస్ డికాక్షన్ కూడా తయారు చేసి త్రాగవచ్చు. డికాక్షన్ చేయడానికి, పావు చెంచా లికోరైస్ పొడి, చిటికెడు దాల్చిన చెక్క పొడి, కొన్ని తులసి ఆకులు, చిటికెడు మిరియాలు కప్పు నీళ్లలో వేసి మరిగించాలి.

# ఈ టీ తాగారంటే రోగనిరోధక శక్తి అమాంతం పెరుగుతుంది?



లెమన్ గ్రాస్ టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది మన రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే గుండె జబ్బులు రాకుండా కూడా నిరోధిస్తుంది. నిమ్మగడ్డితో చేసిన టీ తాగితే శరీరంలో కొవ్వు ఖచ్చితంగా కరిగి బరువు ఈజీగా తగ్గుతారు.ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ఈజీగా నియంత్రణలో ఉంచుతుంది. అలాగే లెమన్ గ్రాస్ టీ క్యాన్సర్ కారకాలను నిర్మూలిస్తుంది. జీర్ణ సమస్యలు ఇంకా నిద్రలేమి సమస్యలకు కూడా చెక్ పెడుతుంది. అలాగే కిడ్నీ, ఒత్తి, తలనొప్పి సమస్యలకు నిమ్మగడ్డితో చేసిన టీ చక్కగా పనిచేస్తుంది. లెమన్ గ్రాస్ టీ తాగితే దగ్గు, జలుబు, అలర్జీ ఇంకా గొంతు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో పేరుకుపోయే టాక్సిన్స్ కూడా ఈజీగా బయటకు పోతాయి.లెమన్ గ్రాస్ టీలో చాలా పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉన్న ఫ్రీ రాడికల్స్ ను ఈజీగా స్వీకరిస్తాయి.అలాగే దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇంకా అలాగే గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి. లెమన్ గ్రాస్‌లో సిట్రల్ ఇంకా జేరేనియల్ అనే రెండు ప్రధాన పదార్థాలు ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో రక్షణ కల్పిస్తాయి.ఇంకా అలాగే లెమన్ గ్రాస్ టీ ని ప్రతిరోజు తాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం చాలా వరకు ఈజీగా తగ్గుతుంది. అలాగే లెమన్ గ్రాస్ ఉన్న సిట్రల్ శరీరంలో క్యాన్సర్ పెరగకుండా కూడా ఈజీగా అడ్డుకుంటుంది. ఎందుకంటే ఇది ప్రభావవంతమైన యాంటీ క్యాన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ తో పోరాడటానికి కూడా చాలా బాగా సాయం చేస్తుంది.ఇంకా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి క్యాన్సర్ కణాలతో పోరాడే శక్తిని కూడా అందిస్తుంది. ఇంకా అలాగే క్యాన్సర్ బారినపడి కీమోథెరపీ, రేడియేషన్ తీసుకుంటున్న వారు కూడా లెమన్ గ్రాస్ టీని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది.ఈ లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల అది రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ లెమన్ గ్రాస్ సిస్టోలిక్ రక్తపోటులో కాస్త తగ్గుదలను ఇంకా డయాస్టోలిక్ రక్తపోటులో స్వల్ప పెరుగుదలను తీసుకురావడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనివల్ల రక్తపోటు ఈజీగా నియంత్రణలో ఉంటుంది. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు కూడా తగ్గుతుంది. మూత్ర ఉత్పత్తిని కూడా పెంచుతుంది.

# ఆ గింజలను రోజుకు పది తీసుకుంటే చాలు



ఈరోజుల్లో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పై శ్రద్ధ పెరిగింది.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. నట్స్, గింజలను ఎక్కువగా తీసుకుంటున్నారు.. గుమ్మడి గింజలు కూడా ఎక్కువగా తీసుకుంటున్నారు. అయితే ఈ గింజలను ఎలా తీసుకోవాలి.. రోజుకు ఎన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం.. వీటిని ఒక్కొక్కరు ఒక్కోలా తీసుకుంటారు.. కొందరు నానబెట్టుకొని తింటే మరికొందరు మాత్రం సలాడ్స్ రూపంలో తింటారు.. ఎలా తిన్నా సరే గుమ్మడికాయ విత్తనాలను తింటే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. గుమ్మడికాయ విత్తనాలను రోజూ తింటే అనేక లాభాలు కలుగుతాయి.. వీటిని రోజూ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.. అధిక కొవ్వు తగ్గిపోతుంది.. ఈ గింజలను తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. జుట్టు పెరుగుతుంది. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. అయితే గుమ్మడికాయ విత్తనాలను రోజుకు ఎన్ని తినాలి అనే సందేహం అందరికీ వస్తుంది.. నిపుణులు ఏం చెబుతున్నారంటే రోజుకు పది గింజలను తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. అంతకు మించితే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# ఓట్స్ ఎక్కువ తింటున్నారా....?



ఓట్స్ ఎక్కువ తింటున్నారా? అయితే తిప్పలు తప్పవు?ఓట్స్ ఎంత ఆరోగ్యకరమైన ఆహారమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కానీ ఓట్స్ ఎక్కువగా తినడం వల్ల ఖచ్చితంగా కొన్ని దుష్ప్రభావాలు కలిగే అవకాశం ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. అయితే మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఓట్స్ అందరికీ మంచిది కాదంటున్నారు.ఎందుకంటే వాటి వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయంటున్నారు. ఓట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను బాగా మెరుగుపరుస్తుంది. కానీ ఇది కొందరిలో గ్యాస్, ఉబ్బరానికి కూడా దారిస్తుందని చెబుతున్నారు. ఇంకా అలాగే, కొంతమందిలో కడుపు నొప్పి, మలబద్ధకానికి కూడా కారణం అవుతుంది. ఓట్స్ అతిగా తింటే కలిగే అనర్థాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..ఓట్స్.. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌గా తినే చాలా పోషకమైన ఆహారం. ఇది ప్రధానంగా కార్బోహైడ్రేట్లు కలిగిన ఆహారం. కానీ, కొంతమందిలో ఓట్స్ తినడం వల్ల దురద, వాపు ఇంకా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి అలెర్జీ ప్రతిచర్యలు కలిగే అవకాశం ఉంది. సాధారణంగా, రోజుకు ఒక కప్పు ఓట్స్ తినడం మాత్రం సురక్షితం.ఈ ఓట్స్‌ను ఇతర ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో కలిపి తినండి. ఫైబర్, ఇతర పోషకాలను కూడా అందిస్తుంది. ఓట్స్‌ను తయారు చేసేటప్పుడు కొవ్వు లేదా చక్కెరను అస్సలు వేసుకోవద్దు. ఎందుకంటే ఇలా చేస్తే కేలరీల కంటెంట్‌ను పెంచుతుంది.ఓట్స్ కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఈ ఓట్స్ సాధారణంగా గ్లూటెన్ రహితంగా ఉంటాయి. కొన్నిసార్లు కర్మాగారాల్లో ఓట్స్ ప్రాసెస్ చేయబడినప్పుడు, వాటిని ఇతర గ్లూటెన్-కలిగిన ధాన్యాలతో కలుపుతారు.అందువల్ల వాటిలోని గ్లూటెన్‌ను జీర్ణించుకోలేని వ్యక్తులకు సమస్యలను కలిగిస్తుంది. ఇంకా అలాగే ఓట్స్ కొందరికి జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. ఓట్స్ అనేవి సాధారణంగా గ్లూటెన్ రహితంగా ఉంటాయి. కొన్నిసార్లు కర్మాగారాల్లో ఓట్స్ ప్రాసెస్ చేయబడినప్పుడు, వాటిని ఇతర గ్లూటెన్-కలిగిన ధాన్యాలతో కలుపుతారట. వాటిలోని గ్లూటెన్‌ను జీర్ణించుకోలేని వ్యక్తులకు ఖచ్చితంగా సమస్యలను కలిగిస్తుంది. ఇంకా అలాగే, కొంతమందిలో కడుపు నొప్పి, మలబద్ధకానికి కూడా కారణం అవుతుంది.

# నేరేడు పండ్లను తింటే ఇన్ని లాభాలా..




జావా ప్లం లేదా సిజిజియం క్యుమిని అని కూడా పిలువబడే నేరేడు పండు కేవలం రుచికరమైనది మాత్రమే కాదు. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటుంది. ఈ చిన్న, ముదురు ఊదా రంగు పండు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది వారి ఆరోగ్యం మెరుగుపరచాలని కోరుకునే వారికి ఇది మంచి ఎంపిక. నేరేడు పండ్ల వివిధ ప్రయోజనాలను, దానిని మీ ఆహారంలో చేర్చడాన్ని మీరు ఎందుకు వాడాలో ఓ సారి చూద్దాం. యాంటీఆక్సిడెంట్ పవర్హౌస్: బ్లాక్ జామున్ యొక్క ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి దాని అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. ఇవి కణాలకు నష్టం కలిగించే హానికరమైన అణువులు. క్యాన్సర్, గుండె జబ్బులతో సహా వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. ఇందుకోసం నేరేడు పండులోని ఆంథోసైనిన్లు, ఎల్లాజిక్ ఆమ్లం, టానిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి, వాపుతో పోరాడటానికి సహాయపడతాయి. విటమిన్లు మరియు ఖనిజాలు సమృద్ధిగా: నల్ల జామున్ మొత్తం ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలకు కూడా గొప్ప మూలం. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇంకా ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పండులో విటమిన్ ఎ కూడా ఉంటుంది, ఇది మంచి దృష్టికి ముఖ్యమైనది. విటమిన్ బి 6 ఇది మెదడు పనితీరు, జీవక్రియకు మద్దతు ఇస్తుంది. వీటితోపాటు పొటాషియం, కాల్షియం మరియు ఇనుము వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి సరైన కండరాల పనితీరు, ఎముక ఆరోగ్యం, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. రక్తంలో చక్కెర నియంత్రణ: నేరేడు పండ్ల అత్యంత ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే సామర్థ్యం. ఈ పండు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడానికి, ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది డయాబెటిస్ లేదా ప్రీ-డయాబెటిస్ ఉన్నవారికి ఆహారంలో విలువైన సహాయకులుగా ఉంటుంది. పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు డయాబెటిక్ న్యూరోపతి, మూత్రపిండాల నష్టం వంటి అధిక రక్తంలో చక్కెరకు సంబంధించిన సమస్యల నుండి రక్షించడానికి కూడా సహాయపడతాయి.

# ఈ పండు అమృతంతో సమానం..!



ఆప్రికాట్ తినడానికి చాలా రుచిగా ఉంటుంది. ముఖ్యంగా ఎండిన ఆప్రికాట్ రుచి చాలా బాగుంటుంది. ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన పండు,డ్రై ఫ్రూట్. డ్రై ఆప్రికాట్లు మిమ్మల్ని ఆరోగ్యవంతంగా చేయడంలో, అనేక వ్యాధులను దూరం చేయడంలో సహాయపడతాయి. దీంతో శరీరానికి సమృద్ధిగా పోషకాలు అందుతాయి. ఆప్రికాట్‌లో ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కెరోటినాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్ ఎండిన ఆప్రికాట్‌లలో కూడా కనిపిస్తాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆప్రికాట్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని మెరుగుపర్చడం ద్వారా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. మలబద్ధకంతో బాధపడుతున్నవారు ఈ పండు తినడం చాలా మంచిది. ఆఫ్రికాట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తుంది. ఇది కంటిచూపును మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఫ్రీరాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడుతుంది. ఆప్రికాట్‌లోని ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గాలనుకునే వారు కూడా ఆప్రికాట్ తినొచ్చు. ఎముకల బలానికి అవసరమయ్యే కాల్షియం, ఐరన్, రాగి, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఆవశ్యక మూలాలు ఆప్రికాట్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఆప్రికాట్లలో రోగనిరోధక శక్తిని పెంపొందించే అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్ పెంచి అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడేస్తాయి. ఆప్రికాట్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. తద్వారా రక్తహీనతకు చెక్ పెట్టవచ్చు. ఆప్రికాట్లలో శరీరానికి వేడి నుంచి ఉపశమనం అందించే లక్షణాలు ఉన్నాయి. అలాగే ఇందులోని యాంటీఇంఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి వంటి వాటిని తగ్గిస్తాయి. ఆప్రికాట్లలో విటమిన్ సి, విటమిన్ ఎతో పాటు ఫైటో న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడంలో సహాయపడతాయి.

# ఖాళీ కడుపుతో పాలు తాగితే లాభామా..?




ఉదయాన్నే ఖాళీ కడుపుతో పాలు తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. ఎందుకంటే ఇందులో మన మొత్తం ఆరోగ్యానికి అవసరమైన కాల్షియం, ప్రొటీన్లు, విటమిన్లు,మినరల్స్ వంటి పోషకాలు ఉంటాయి.రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో పాలు తాగడం వల్ల గ్యాస్, త్రేనుపు వంటి సమస్యలు నయమవుతాయంటున్నారు. అంతే కాకుండా, పాలలో ఉండే కొవ్వు పొట్టలోని పొరల్లో వ్యాపించి చికాకును తగ్గించడంలో సహాయపడుతుంది.పాలలో ఉండే ప్రొటీన్ , దాని శక్తి మెదడును బూస్ట్ చేయడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. అందువల్ల, పరగడుపునే పాలు తాగడం వల్ల త్వరగా ఆకలి వేయదు. దీంతో జీర్ణవ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఇది మెదడుకు పదును పెడుతుంది. ఎముకలను బలపరుస్తుంది.అయితే, కొంతమందికి పాల ఉత్పత్తుల వల్ల అలెర్జీ కలిగిస్తుంది. అలాంటి వారికి ఖాళీ కడుపుతో పాలు తాగితే కడుపు ఉబ్బరం, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. కొంతమందికి ఉదయాన్నే పాలు తాగడం వల్ల శరీరంలో యాసిడ్ ఉత్పత్తి పెరగడం, త్రేనుపులు, గ్యాస్ట్రిక్ సర్క్యులేషన్ వంటి సమస్యలు ఎదురవుతాయి. అలాగే, కొన్ని రకాల మందులు వాడే వారు ఖాళీ కడుపుతో పాలు తాగడం మంచిది కాదు.



# "వారు నాకు చెప్పారు..."

## 18 ఏళ్ళ వయసులో తన కాస్టింగ్ కౌచ్ అనుభవం గురించి ఇషా

ఫిజా సినిమాతో హిందీలో అరంగేట్రం చేసిన బాలీవుడ్ నటి ఇషా కొప్పికర్, పరిశ్రమలోకి ప్రవేశించిన తొలినాళ్లలో తనకు ఎదురైన కాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయటపెట్టింది. 18 ఏళ్ల వయసులో జరిగిన భయంకరమైన కాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, "నాకు 18 ఏళ్ల వయసులో ఒక సెక్రటరీ మరియు నటుడు కాస్టింగ్ కౌచ్ కోసం నన్ను సంప్రదించారు. పని రావాలంటే నటీనటులతో 'ఫ్రెండ్లీ'గా ఉండాలని చెప్పారు. నేను చాలా స్నేహపూర్వకంగా ఉన్నాను, కానీ 'స్నేహపూర్వక' అంటే ఏమిటి? నేను చాలా స్నేహపూర్వకంగా ఉన్నాను, ఏక్తా కపూర్ ఒకసారి నన్ను కొంత వైఖరితో ఉండమని చెప్పింది. ఇషా కొప్పికర్ కూడా ఒక %ూ%-జాబితా నటుడు తనను ఒంటరిగా కలవమని అడిగిన సందర్భాన్ని వివరించింది. "నాకు 23 ఏళ్ళ వయసులో, ఒక నటుడు నా డ్రైవర్ లేదా మరెవరూ లేకుండా తనను ఒంటరిగా కలవమని అడిగాడు, ఎందుకంటే అతను ఇతర నటీమణులతో సంబంధం ఉన్నట్లు పుకార్లు వచ్చాయి. 'ఇప్పటికే నాపై వివాదాలున్నాయి, సిబ్బంది పుకార్లు పుట్టిస్తున్నారు' అని అన్నారు. కానీ నేను నిరాకరించాను మరియు నేను ఒంటరిగా రాలేనని చెప్పాను. అతను హిందీ చిత్ర పరిశ్రమ నుండి %ూ%-జాబితా నటుడు. ఇషా కొప్పికర్ తన వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో చాలా పారదర్శకంగా ఉంటుంది. ఉదాహరణకు, రెండు సంవత్సరాల క్రితం, స్టార్ కాస్టింగ్ కౌచ్‌తో తన అనుభవాన్ని గురించి తెరిచింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆమె మాట్లాడుతూ, "నేను హీరోని పిలిచాను, అతన్ని ఒంటరిగా కలవమని అడిగాను. ఆ సమయంలో, అతను అవిశ్వాసంపై ఆరోపణలు ఎదుర్కొన్నాడు, కాబట్టి అతను నన్ను నా సిబ్బందిని మినహాయించమని అడిగాడు. ఆ తర్వాత ఇషా నిర్మాతను పిలిచి, "టాలెంట్ మరియు లుక్స్ కారణంగా ఎంపిక చేయబడిందని మరియు అది నాకు మంచి పనిని అందిస్తే సరిపోతుంది" అని చెప్పింది. ఇషా కొప్పికర్ కెరీర్ 90లలో మోడల్‌గా ప్రారంభమైంది. ఆమె 1995 సంవత్సరంలో మిస్ ఇండియా అందాల పోటీలో కూడా పాల్గొని మిస్ టాలెంట్ క్రౌన్ గెలుచుకుంది. ఇషా వివిధ హిందీ, తమిళం, తెలుగు, కన్నడ మరియు మరాఠీ చిత్రాలలో పనిచేసింది. ఆమె బాలీవుడ్ హిట్‌లలో ప్యార్ ఇష్క్ ఔర్ మొహబ్బత్, హమ్ తుమ్, డాన్, డార్లింగ్ మరియు 36 చైనా టౌన్ ఉన్నాయి. తదుపరి, ఇషా తమిళ చిత్రం అయాలాన్‌లో కనిపించనుంది.



## 'కల్కి' సినిమాలో మలయాళం స్టార్ నటి..

# అన్నా బెన్ ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో పాన్ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898 AD' కూడా ఒకటన్న విషయం తెలిసిందే. మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ఇంకా 7 రోజులు మాత్రమే ఉండడంతో ప్రమోషన్స్ శరవేగంగా చేస్తుంది కల్కి టీమ్. ఇందులో భాగంగానే తాజాగా ఈ మూవీ నుంచి మరో స్టార్ హీరోయిన్ పాత్రను రివీల్ చేసింది. ఈ సినిమాలో మలయాళం స్టార్ నటి అన్నా బెన్ నటిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అన్నా బెన్ కైరా పాత్రను పోషించింది. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్‌గా మారింది. దీపికా పదుకొనే, దిశా పటానీ కథానాయికలుగా నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# నా పెద్ద కూతురును చూస్తుంటే గర్వంగా ఉంది : మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల నిర్మాణంలో వచ్చిన తాజా వెబ్ సిరీస్ 'పరువు'. గోల్డెన్ బాక్స్ ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై సుస్మిత కొణిదెల ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించగా నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య నాగబాబు కీలక పాత్రలు పోషించారు. టాలీవుడ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ కొన్ని రోజుల క్రితం పోలీసులతో గొడవపడినట్లు వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ గొడవ అంతా ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా చేసినదే. అయితే ఈ వెబ్ సిరీస్ ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో జూన్ 14 నుంచి స్ట్రీమింగ్ అవుతుంది. ఇక ఈ వెబ్ సిరీస్‌కు పాజిటివ్ టాక్ రావడంతో ఈ సిరీస్ చూసిన సినీ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా పరువు వెబ్ సిరీస్‌ను చూసిన మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పరువు చాలా పెద్ద సక్సెస్ అయింది. తెలుగు ఓటీటీలో అద్భుతమైన కంటెంట్‌ను ఇస్తున్న సుష్మిత కొణిదెలను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. నా ప్రియమైన సోదరుడు నాగబాబు అద్భుతంగా నటించారు" అని చిరు ట్వీట్ చేశారు. దీనితో పాటు ఒక చక్కటి ప్లాన్‌తో చందు బాడీ మాయం చేసి, ఆ జంట పడే తిప్పలు.. అదే విషయమై ఎమ్మెల్యే గారి పాట్లు.. చివరకి ఈ జంట తప్పించుకుందా? లేదా? అని సీజన్2లోనే చూడాలనుకుంటా అని తన ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు.





# కీలక రేట్లపై ఇప్పుడైతే సాహసాలు చేయలేం




ప్రస్తుత పరిస్థితిలో పరపతి విధాన వైఖరిని మార్చడం తొందరపాటే అవుతుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ అభిప్రాయపడ్డారు. ద్రవ్యోల్బణం లక్షిత శ్రేణికి పరిమితం కానందున, కీలక రేట్ల విషయంలో ఇప్పుడైతే ఎటువంటి సాహసం చేయాలని ఆర్‌బీఐ అనుకోవట్లేదని ఇక్కడ జరిగిన ఓ సమావేశంలో ఆయన తెలిపారు. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఫ్యూచర్స్, ఆప్షన్ (ఎఫ్ అండ్ ఓ) విభాగంలో అధిక ట్రేడింగ్ లావాదేవీలు నమోదవుతుండటాన్ని సెబీతో కలిసి ఆర్‌బీఐ కూడా పర్యవేక్షిస్తోందని.. ఈ అంశంలో ఏ నిర్ణయమైనా సెబీనే తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ ఏడాది జనవరి- మార్చి త్రైమాసికానికి కరెంటు ఖాతా లోటు (సీఏడీ), 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి 9 నెలలకు నమోదైన 1.2% కంటే కూడా తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని దాస్ చెప్పారు. వచ్చే వారంలో ఈ గణాంకాలు విడుదల కానున్నాయి. 2022-23లో తొలి 9 నెలలకు గాను కరెంటు ఖాతా లోటు, జీడీపీలో 2.6 శాతంగా నమోదైంది. వాణిజ్య లోటు తగ్గుముఖం పట్టడంతో, 2023-24 ఇదే కాలంలో ఇది 1.2 శాతానికి దిగివచ్చింది. అంతర్జాతీయ బాండ్ల సూచీల్లో భారత్ చేరిక తర్వాత పెట్టుబడుల రాక పెరిగిందంటూ వస్తున్న వార్తలపై స్పందిస్తూ.. భవిష్యత్తులో ఫారెక్స్ ఒడుదొడుకుల నియంత్రణకు అవసరమైన సాధనాలుగా వాడేందుకు, విదేశీ మారకపు నిల్వలను పెంచుకోవడాన్ని భారత్ కొనసాగిస్తుందని దాస్ వివరించారు. నిల్వలపరంగా వైవిధ్యం ఉండేందుకు పసిడి నిల్వలూ పెంచుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తమ అంచనా అయిన 7.2 శాతంగానే దేశ వృద్ధి రేటు నమోదుకావచ్చని ఆర్‌బీఐ నమ్ముతోందని పేర్కొన్నారు. ఏప్రిల్- జూన్‌లో అంచనాకు మించి వృద్ధి నమోదుకావచ్చని తమ అంతర్గత విశ్లేషణలో గుర్తించామని పేర్కొన్నారు.

# పైలట్ల కొరత తీర్చేందుకు ప్రత్యేక శిక్షణ



ఎయిరిండియా పైలట్లుగా స్థిరపడాలనుకునే వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమైంది. అందుకోసం మహారాష్ట్రలోని అమరావతిలో ఏడాదికి 180 మందికి శిక్షణ ఇచ్చేందుకు అకాడమీను ఏర్పాటు చేస్తోంది. అందులో ట్రెయినింగ్ పూర్తిచేసినవారిని నిబంధనల ప్రకారం నేరుగా సంస్థలో పైలట్లుగా నియమించుకోనున్నారు. ఏటా విదేశాలకు వెళ్లేవారి సంఖ్య పెరుగుతోంది. దానికితోడు విమానయాన సంస్థలు ఎయిర్‌క్రాఫ్ట్‌లను పెంచుతున్నాయి. దాంతోపాటు దేశీయంగా టైర్2, 3 నగరాలకు కూడా విమాన సేవలను విస్తరించాలని కంపెనీలు యోచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా విమానాలను కొనుగోలు చేస్తున్నాయి. అయితే కంపెనీలు భావించినట్లు ఎయిర్‌క్రాఫ్ట్‌ల సంఖ్యను పెంచితే వాటిని నడిపేందుకు పైలట్ల అవసరం ఏర్పడనుంది. ఈ సమస్యను ముందే ఊహించిన టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిరిండియా పైలట్లుగా స్థిరపడాలనుకునేవారికి ట్రెయినింగ్ ఇవ్వనుంది. శిక్షణ పూర్తిచేసుకున్నాక నేరుగా సంస్థలో ఉద్యోగం కల్పించాలని యోచిస్తోంది. ఇండిగో, స్పైస్‌జెట్ వంటి భారత విమానయాన సంస్థలు విదేశాల్లోని స్వతంత్ర పైలట్ ట్రయినింగ్ అకాడమీలతో అనుబంధంగా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఇండిగో సంస్థ విదేశాల్లోని ఏడు ఫ్లైట్ స్కూళ్లతో అనుబంధం కలిగి ఉంది. ఇప్పటికే ఈ సంస్థ అమెరికన్ కంపెనీ పైపర్, యూరోపియన్ సంస్థ డైమండ్ నుంచి దాదాపు 30 సింగిల్ ఇంజిన్, నాలుగు మల్టీ ఇంజిన్ విమానాల డెలివరీకి ఒప్పందం కుదుర్చుకుంది. దాంతో విదేశీ అకాడమీలతో అనుబంధంగా ఏర్పడి పైలట్లను నియమించుకోనుంది. ఎయిరిండియా మాత్రం పైలట్ల కొరత తీర్చుకునేందుకు ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించింది.

# ఆ రంగంలో ఉద్యోగంతో బంగారు భవిష్యత్..!



ఇటీవల కాలంలో యువత అధికంగా కొత్త తరహా ఉద్యోగాల వైపు మళ్లుతున్నారు. సాంప్రదాయ ఉద్యోగాల కంటే అధిక రాబడితో పాటు మంచి గుర్తింపునిచ్చే ఉద్యోగాల కోసం వెతుకుతున్నారు. గ్లోబల్ హైరింగ్, మ్యాచింగ్ ప్లాట్‌ఫారమ్ భారతదేశానికి సంబంధించిన బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) సెక్టార్‌లో ఉద్యోగాల కోసం ఇటీవల కాలంలో ఎక్కువ మంది యువత ఆసక్తి చూపుతున్నారు. అయితే బీఎఫ్ఎస్ రంగం సాంకేతిక నైపుణ్యాలతో పాటు సాఫ్ట్ స్కిల్స్‌కు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తోంది. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లిష్ ఫ్లూయన్సీతో పాటు విశ్లేషణాత్మక నైపుణ్యాలు ఉంటే ఈ రంగంలో ఉద్యోగం సాధించడం చాలా సులువని నిపుణులు చెబుతున్నారు. బీఎఫ్ఎస్ఐ సెక్టార్‌లో ఉద్యోగాల గురించి వివరాలను తెలుసుకుందాం. బీఎఫ్ఎస్ఐ సెక్టార్ ఉద్యోగ నియామకాలను చేసే వారు కమ్యూనికేషన్ నైపుణ్యాలు కచ్చితంగా ఎసెస్ చేస్తారుని నిపుణులు తెలుపుతున్నారు. కస్టమర్-సెంట్రిక్ సేవలపై ఈ సెక్టార్ దృష్టిని ప్రతిబింబిస్తుంది. అలాగే సంక్లిష్ట ఆర్థిక సమాచారానికి సంబంధించిన స్పష్టమైన కమ్యూనికేషన్ అవసరాన్ని ప్రతిబింబిస్తుంది. ఆంగ్ల ప్రావీణ్యం కూడా ఈ ఉద్యోగాల్లో కీలకంగా మారనుంది. విశ్లేషణాత్మక నైపుణ్యాలతో పాటు పాటు డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం బీఎఫ్ఎస్ఐలో ఉద్యోగాన్ని సాధించడంలో కీలకంగా ఉంటాయ.ఇ ఇన్నోవేషన్, కస్టమర్ సంతృప్తితో పాటు సాఫ్ట్ స్కిల్స్ కీలక పాత్రను గుర్తించాలని నిపుణులు సూచిస్తున్నారు. సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యతను పొందుతున్నప్పటికీ బీఎఫ్ఎస్ఐ నిపుణులకు సాంకేతిక నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవిగా ఉంటాయి. అకౌంటింగ్, మైక్రోసాఫ్ట్ ఎక్సెల్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్, ఎస్ఏపీ, సేల్స్, మైక్రోసాఫ్ట్ పవర్ పాయింట్, ఎజైల్ మెథడాలజీస్ నైపుణ్యం ఉంటే బీఎప్ఎస్ఐ రంగంలో రాణించవచ్చని నిపుణులు వివరిస్తున్నారు. సాఫ్ట్ స్కిల్స్‌తో పాటు టెక్నికల్ స్కిల్స్ ప్రావిణ్యాన్ని కంపెనీలు ఇష్టపడతాయని వివరించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లిష్ ఫ్లూయన్సీతో పాటు విశ్లేషణాత్మక నైపుణ్యాలు ఉంటే ఈ రంగంలో ఉద్యోగం సాధించడం చాలా సులువని నిపుణులు చెబుతున్నారు. బీఎఫ్ఎస్ఐ సెక్టార్‌లో ఉద్యోగాల గురించి వివరాలను తెలుసుకుందాం. బీఎఫ్ఎస్ఐ సెక్టార్ ఉద్యోగ నియామకాలను చేసే వారు కమ్యూనికేషన్ నైపుణ్యాలు కచ్చితంగా ఎసెస్ చేస్తారుని నిపుణులు తెలుపుతున్నారు.

# భారత్‌లో పెరుగుతున్న కస్టమ్స్ మోసాలు..




భారతదేశంలో ఇటీవల కాలంలో ప్రజలను మోసగించేందుకు మోసగాళ్లు సరికొత్త దారులను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా ఏదైనా అవసరంతో ఇతరులకు పార్శిల్స్ చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని ఇటీవల కాలంలో కస్టమ్స్ పేరుతో ఫోన్ చేసే మోసాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ కస్టమ్స్ పేరుతో మోసం చేసే మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ (సీబీఐసీ) కోరింది. ఈ మేరకు ఇటీవల సీబీఐసీ ఓ ప్రకటన విడుదల చేసింది. భారతీయ కస్టమ్స్ అధికారులుగా నటిస్తూ ప్రజల డబ్బును కొట్టేస్తున్నారని ఇటీవల న్యూస్ పోర్టల్స్/సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వివిధ సంఘటనలు వెలుగులోకి వచ్చాయని సీబీఐసీ పేర్కొంది. కాబట్టి ఈ మోసాలను అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని వివరించింది. ఈ నేపథ్యంలో కస్టమ్స్ పేరుతో చేసే మోసాల గురించి వివరాలను తెలుసుకుందాం. కస్టమ్స్ పేరుతో జరిగే మోసాలు ప్రధానంగా ఫోన్ కాల్‌లు లేదా ఎస్ఎంఎస్ వంటి డిజిటల్ మార్గాలను ఉపయోగించి జరుగుతాయి. ముఖ్యంగా మోసగాళ్లు కాల్ చేసి మీ పార్శిల్‌లో నిషేధిత వస్తువులు గుర్తించామని, ఈ తప్పుకు చట్టప్రకారం పడే శిక్షలను వివరిస్తూ భయపెడతారు. వీటి నుంచి తప్పించుకునేందుకు డబ్బు డిపాజిట్ చేయాలని మన ఖాతా నుంచి సొమ్ము తస్కరిస్తూ ఉంటారు. ఈ మోసాలను అరికట్టేందుకు ప్రజల అవగాహన చాలా ముఖ్యమని సీబీఐసీ ఒక మల్టీ మోడల్ అవగాహన ప్రచారాన్ని నిర్వహిస్తోంది. ఇందులో వార్తాపత్రిక ప్రకటనలు, సాధారణ ప్రజలకు ఎస్ఎంఎస్/ఈ-మెయిల్‌లు, సోషల్ మీడియా ప్రచారం, సీబీఐసీ ఫీల్డ్ ఫార్మేషన్‌ల ద్వారా అవగాహన ప్రచారాలు ఉంటాయి.

# సరికొత్త గరిష్ఠాలకు సూచీలు...!





**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 186 పాయింట్లు పెరిగి 77,487 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 40 పాయింట్లు లాభపడి 23,598 దగ్గర కొనసాగుతోంది. రెండు ప్రధాన సూచీలు ఆరంభ ట్రేడింగ్‌లోనే సరికొత్త గరిష్ఠాలకు చేరాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 85.34 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో ఇండస్ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, టీసీఎస్, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టైటన్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎం అండ్ ఎం, ఎల్ అండ్ టీ, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. టెక్ స్టాక్స్‌లో వచ్చిన పరుగుతో అమెరికా మార్కెట్లు మంగళవారం రికార్డు గరిష్ఠాలకు చేరుకున్నాయి. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలూ అదే బాటలో పయనిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.34 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ. 2,570 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ. 1,556 కోట్ల వాటాలను కొన్నారు.

# క్రెడిట్ కార్డు విషయంలో ఈ తప్పులు చేస్తున్నారా.?




ప్రస్తుతం దాదాపు ప్రతీ ఒక్కరూ క్రెడిట్ కార్డును ఉపయోగిస్తున్నారు. బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతీ ఒక్కరికీ క్రెడిట్ కార్డ్ వినియోగం అనివార్యంగా మారింది. బ్యాంకుల మధ్య నెలకొన్న పోటీ, ప్రైవేటు బ్యాంకులు పెరగడం.. కారణం ఏదైనా క్రెడిట్ కార్డు వినియోగదారుల సంఖ్య భారీగా పెరిగింది. బ్యాంకులు సైతం క్రెడిట్ కార్డుల జారీ విషయంలో నిబంధనలను సడలించడం క్రెడిట్ కార్డుల వినియోగం పెరగడానికి కారణాలు చెప్పొచ్చు. ఇదిలా ఉంటే క్రెడిట్ కార్డుల చెల్లింపులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని గణంకాలు చెబుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన డేటాను పరిశీలిస్తే.. 2023 నాటికి క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్ రూ. 4072 కోట్లకు పెరిగింది. అయితే క్రెడిట్ కార్డు చెల్లింపుల్లో మీరు చేసే నిర్లక్ష్యం దీర్ఘకాలంలో మీ ఆర్థిక పరిస్థితిపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. చాలా మంది క్రెడిట్ కార్డ్ బిల్ చెల్లించే సమయంలో మినిమం బిల్ పే చేసి మిగతా మొత్తాన్ని వచ్చే నెలకు ఫార్వార్డ్ చేస్తుంటారు. అయితే ఇలా ఒకటిరెండు సార్లు చేస్తే పర్లేదు కానీ దీనినే కంటిన్యూ చేస్తే మాత్రం క్రెడిట్ హిస్టరీ దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. మిగిలిన బకాయిలపై బ్యాంకులు పెద్ద ఎత్తున వడ్డీని వసూలు చేయడమే కాకుండా మీ సిబిల్ స్కోర్‌పై కూడా ప్రభావం పడుతుంది. ఇదిలా ఉంటే మనలో చాలా మంది ప్రతీ నెల క్రెడిట్ లిమిట్‌ను గరిష్టంగా ఉపయోగిస్తుంటారు. అయితే ఇలా చేయడం వల్ల కూడా మీ క్రెడిట్ స్కోర్ పై ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

# ఎన్ఎండీసీ పరిశోధనా కేంద్రం




**హైదరాబాద్ :** ప్రభుత్వ రంగ ఖనిజాల సంస్థ ఎన్ఎండీసీ లిమిటెడ్ హైదరాబాద్‌లోని పటాన్‌చెరులో నూతన పరిశోధన- అభివృద్ధి కేంద్రాన్ని (ఆర్అండ్‌డీ సెంటర్) ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని ఎన్ఎండీసీ సీఎండీ అమితవ ముఖర్జీ ప్రారంభించారు. ఖనిజాల ప్రాసెసింగ్, ఉక్కు ఉత్పత్తికి సంబంధించిన అత్యాధునిక ప్రాసెస్‌లపై ఈ కేంద్రంలో పరిశోధనలు నిర్వహించి, వాటిని అమలు చేస్తారని ముఖర్జీ తెలిపారు. ఇందుకోసం ఆటోమేటెడ్ మినలర్ అనలైజర్, ఎక్స్-రే ఫ్లూరోసెన్స్ (ఎక్స్ఆర్ఎఫ్) అనలైజర్ వంటి అత్యాధునిక సామగ్రిని సమకూర్చుకున్నారు. ప్రధానంగా 'పెల్లెటైజేషన్' పై ఇక్కడి శాస్త్రవేత్తలు దృష్టి సారిస్తారు. హైడ్రోజన్ రిడక్షన్ సదుపాయం, మైక్రోవేవ్ ఆధారిత హీటింగ్ ఫర్నేస్ ఉండటం వల్ల, ఉక్కు ఉత్పత్తికి సంబంధించిన పరిశోధనలను అధికంగా చేపట్టే అవకాశం ఈ కేంద్రంలో ఉంది. గత అయిదేళ్లలో పరిశోధన- అభివృద్ధి కార్యకలాపాలపై దాదాపు రూ. 150 కోట్లు వెచ్చించినట్లు అమితవ ముఖర్జీ వెల్లడించారు. 5 దశాబ్దాలుగా దేశంలో ఖనిజాల ప్రాసెసింగ్‌లో ఎన్ఎండీసీ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో దిలీప్ కుమార్ మొహంతీ, వినయ్ కుమార్, బి.విశ్వనాథ్ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా 'పెల్లెటైజేషన్' పై ఇక్కడి శాస్త్రవేత్తలు దృష్టి సారిస్తారు.

# మార్కెట్‌లోకి సూపర్ ఫాస్ట్ చార్జింగ్ కారు ఎంట్రీ

ప్రపంచవ్యాప్తంగా వాహన రంగంలో ఎలక్ట్రిక్ వాహనాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా ఈవీలంటే ప్రజలు వెనుకడుగు వేసే చార్జింగ్ సమస్యకు చెక్ పెట్టేలా ఇటీవల కాలంలో చాలా వాహనాలు లాంచ్ అవుతున్నాయి. ప్రస్తుత ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఒక గంట ఛార్జింగ్ స్టాప్‌లతో అనుకూలమైన పట్టణ ప్రయాణాలను అనుమతిస్తుంది. అయితే ఛార్జింగ్ వేగం వేగవంతం చేసేలా ఓ సరికొత్త కారు మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. లోటస్ ఇమియా పేరతో లాంచ్ అయిన చార్జింగ్ వేగంలో ఏ కారు పోటీపడదని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో లోటస్ ఇమియా కారు వివరాలను తెలుసుకుందాం. లోటస్ ఇమియా కేవలం 14 నిమిషాల్లో కేవలం 10 శాతం నుండి 80 శాతం చార్జింగ్ ఎక్కుతుంది. ఈ చార్జింగ్‌తో సుమారు 320 కిలోమీటర్ల డ్రైవింగ్ పరిధిని ఆశ్వాదించవచ్చు. ముఖ్యంగా పీక్ ఛార్జింగ్ పీరియడ్‌లలో అస్థిరమైన 402 కేడబ్ల్యూ పవర్‌ని ఉపయోగించుకుని వేగంగా చార్జ్? అవ్వడం ఈ కారు ప్రత్యేకత. అలాగే పోర్ష్చే టైకాన్ వంటి కంపెనీల చార్జింగ్ పరిధి ఇప్పుడు ఇమియా కంటే తక్కువేని నిపుణులు చెబుతున్నారు.



ఈ కారులో అధునాతన 800 వోల్ట్ బ్యాటరీ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేయడం వల్ల ఇలాంటి ఫాస్ట్ చార్జింగ్ సాధ్యం అవుతుందని ఆ కంపెనీ ప్రతినిదులు చెబుతున్నారు. ఈ కారు బ్యాటరీ ప్యాక్ కచ్చితమైన ఇంజనీరింగ్ థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో వస్తుంది. అయితే హై-స్పీడ్ ఛార్జింగ్ వల్ల బ్యాటరీలు పాడవ్వకుండా ఎక్కువ రోజులు మన్నికలో ఉండేలా లోటస్ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఇమియా కారు పనితీరు ప్రస్తుతం ఈవీ వాహనాల పనితీరుకు భిన్నంగా ఉంటుంది.

# కౌరవ సభకు వెళ్తున్నాం...

## కానీ అదరొద్దు బెదరొద్దు: జగన్



**విజయవాడ :** " జగన్ ఓడిపోయాడు.. చనిపోలేదు అని ఒకరు అంటారు. చచ్చేదాకా కొట్టాలి, అని ఇంకొకరు అంటారు. ఇలాంటి కౌరవుల సభకు మనం వెళ్లాలి. ఇలాంటి వ్యక్తుల మధ్య అసెంబ్లీలో మనం ఏదో చేయగలం అనే నమ్మకం లేదు. పాపాలు పండే కొద్దీ ప్రజలతో కలిసి, ప్రజలతో నిలబడి చేసే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఊపందుకుంటున్నాయి. శిశుపాలుడి పాపాలు పండినట్టుగా ఇప్పటికే చంద్రబాబు పాపాలు పండుతూనే ఉన్నాయి" వైసీపీ అధినేత జగన్అన్నారు. శక్రవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధమవుతున్న తరుణంలో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ, " కులం, మతం, ప్రాంతం చూడకుండా.. ఏ పార్టీకి ఓటు వేశారని చూడకుండా.. జగన్ డోర్ డెలివరీ చేశారు. ఇవాళ తమ పార్టీకి ఓటు వేయలేదని దాడులు చేస్తున్నారు, అవమానిస్తున్నారు. ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. శిశుపాలుడి పాపాలు చాలా వేగంగా పండుతున్నాయి" అని ఉద్వేగంగా జగన్ అన్నారు.

**మనం ఓడిపోలేదు**

"మనం ఎప్పుడూ కూడా ఇలాంటివి చూడలేదు. మన ప్రభుత్వంలో మేనిఫెస్టో అన్నది ప్రభుత్వ కార్యాలయాల్లో కనిపించే పాలన అయితే, ఇప్పుడు రెడ్ బుక్స్ అని హోర్డింగులు పెడుతున్నారు. అందులో ఏ అధికారిపై కక్ష సాధించాలి. ఎవరిపై దాడులు చేయాలి, ఎవరిపై కక్షసాధించాలి. అని రాసుకుంటున్నారు. కొడతాం, చంపుతాం అంటున్నారు, అయినా అదరం బెదరం అని జగన్ అన్నారు. ఓడిపోయామన్న భావనను మనసులో నుంచి తీసేయండి. మనం ఓడిపోలేదు.. అన్న విషయాన్ని గుర్తించండి. న్యాయంగా, ధర్మంగా మనం ఓడిపోలేదు. ప్రతీ ఇంట్లో కూడా మనం చేసిన మంచి ఉంది. ప్రతీ ఇంటికీ కూడా మనం తలెత్తుకుని పోగలం. చెప్పిన పని చేశాం కాబట్టి.. ప్రజల మధ్యకి గౌరవంగా వెళ్లగలుగుతాం. కాలం గడుస్తున్న కొద్దీ మన పట్ల అభిమానం వ్యక్తమవుతుందన్నారు.

**మళ్లీ గెలుస్తాం**

మళ్లీ మనం రికార్డు మెజార్టీలో గెలుస్తాం. మోసపోతున్నవారికి మనం అండగా నిలవాలి. మనకార్యకర్తలకు మనం తోడుగా ఉండాలని జగన్ హిత బోధ చేశారు. ఎప్పుడూ చూడని విధంగా కార్యకర్తలమీద, సానుభూతి పరులమీద దాడులు చేస్తున్నారు. కొన్ని చోట్ల అవమానాలు, ఆస్తుల నష్టాలు చేస్తున్నారు. వీళ్లందరికీ కూడా భరోసా ఇవ్వాలన్నారు. మీ నియోజకవర్గంలో కార్యకర్తలకు తోడుగా ఉండండి. వారిని పరామర్శించండి. ఇప్పటికే పార్టీ తరపున ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పార్టీ ఇస్తే సహాయాన్ని మీరు స్వయంగా అందించండి. రాబోయే రోజుల్లో నేను కార్యకర్తలను కలుసుకుంటాను. నష్టపోయిన ప్రతీ కార్యకర్తనూ కలిసి వారికి భరోసానిచ్చే కార్యక్రమం చేస్తాను" అన్నారు. మా ఎమ్మెల్యే, మా ఎమ్మెల్యే కేండిడేట్ మా వద్దకు రాలేదనే మాట అనిపించుకోవచ్చు. కార్యకర్తలు కష్టాల్లోనూ మనతోనూ ఉన్నారు. జెండాలు మోసి కష్టాలు పడ్డారు. వారికి తోడుగా నిలవాలి. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలరు అందరికీ భరోసా ఇవ్వండి. వీరిని బెదిరించే కార్యక్రమాలు, జోరుగా ప్రలోభాలు జరుగుతున్నాయి. రాజీనామాలు చేయాలని బెదిరిస్తున్నారు. మీ నియోజకవర్గాల్లో కార్యకర్తలను, నాయకులను పిలిచి మాట్లాడండి అని జగన్ వివరించారు.

# లీకైన నీట్ ప్రశ్నాపత్రం నాకు దొరికింది

న్యూఢిల్లీ: నీట్ యుజి 2024 ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం గురువారం కొత్త మలుపు తిరిగింది. పరీక్ష జరిగిన రోజుకు ముందు రోజు రాత్రే తనకు జూనియర్ ఇంజనీర్గా పనిచేసే తన మేనమామ నుంచి ప్రశ్నాపత్రం అందినట్లు ఈ కేసులో అరెస్టయిన నలుగురు విద్యార్థులలో ఒకరు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. బీహార్ నుంచి అరెస్టు చేసిన నలుగురు విద్యార్థులలో ఒకడైన అనురాగ్ యాదవ్ తన నేరాన్ని పోలీసుల ఎదుట అంగీకరించాడు. బీహార్లోని సమస్తిపూర్కు చెందిన అనురాగ్ యాదవ్(22) ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం.. బీహార్లోని దానాపూర్ పట్టణ కౌన్సిల్(దానాపూర్ నగర పరిషద్)లో జూనియర్ ఇంజనీర్గా పనిచేస్తున్న తన మేనమాన సికందర్ ప్రసాద్ యోదవేందు తనకు ఫోన్ చేసి రాజస్థాన్లోని కోటా నుంచి వాపసు వచ్చెయ్యాలని చెప్పాడు. నీట్ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశానని ఆయన తనకు తెలిపాడు. దీంతో తాను కోటా నుంచి తిరిగివచ్చేశానని, తన మేనమామ తనను అమిత్ ఆనంద్, నితీష్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తుల వద్దకు 2024 మే 4వ తేదీ రాత్రి తీసుకువెళ్లాడని అనురాగ్ తెలిపాడు. తనకు అక్కడ నీట్ ప్రశ్నాపత్రం, జవాబు పత్రం రెండూ ఇచ్చారని, అవి తీసుకుని తన ఇంటికి వచ్చి రాత్రంతా వాటిని చదువుతూ బట్టీ పట్టానని అతను తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. మరుసటి రోజు పరీక్షలో యథాతథంగా అవే ప్రశ్నలు వచ్చాయని అతను తెలిపాడు. పరీక్ష రాసి బయటకు వచ్చిన తర్వాత పోలీసులు తనను అరెస్టు చేశారని, తాను తన నేరాన్ని ఒప్పుకున్నానని అతను తెలిపాడు. కాగా..అనురాగ్ యాదవ్తోపాటు అరెస్టయిన సికందర్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తాను ఏ పోటీ పరీక్షకు చెందిన




ప్రశ్నాపత్రాన్నయినా లీక్ చేయగలమని నిందితులు నితీష్ కుమార్, అమిత్ ఆనంద్ తనకు చెప్పారని పేర్కొన్నాడు. నీట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలంటే ప్రతి అభ్యర్థికి రూ. 30 లక్షల నుంచి 32 లక్షల వరకు ఖర్చువుతందని వారిద్దరూ తన తో అన్నారని అతను తెలిపాడు. దీనికి తాను అంగీకరించి పరీక్ష పాసవ్వడానికి నలుగురు అభ్యర్థులకు సాయం చేయాలని తాను కోరానని, మే 4వ తేదీ రాత్రి ఆ నలుగురిని నితీష్ కుమార్, అమిత్ ఆనంద్ వద్దకు తీసుకెళ్లానని, ప్రశ్నాపత్రాన్ని ఆ ఇద్దరూ ఇచ్చారని సికందర్ తెలిపాడు. దురాశతో తాను ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 30 లక్షలకు బదులుగా రూ. 40 లక్షలు తీసుకున్నానని సికందర్ వెల్లడించాడు. కాగా..నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ జరిగినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గతవారం ఖండించారు. ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని కూడా ఆయన విమర్శించారు.

## రామాయణాన్ని కించపరుస్తూ స్కిట్..
## విద్యార్థులకు రూ. 1.2లక్షల ఫైన్ వేసిన ఐఐటీ బాంబే

న్యూఢిల్లీ: పవిత్ర ఇతిహాసం రామాయణాన్ని కించపరుస్తూ నాటకం వేసిన విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక ఐఐటీ బాంబే విద్యాసంస్థ భారీ జరిమానా విధించింది. ఒక్కో విద్యార్థికి ఏకంగా రూ. 1.20 లక్షల చొప్పున ఫైన్ వేసింది. ఈ ఏడాది మార్చి 31వ తేదీన ఐఐటీ బాంబేలో వార్షిక ఆర్ట్స్ ఫెస్టివల్ జరిగింది. ఫెస్ట్లో భాగంగా కొందరు విద్యార్థులు 'రాహోవన్' పేరుతో నాటకాన్ని ప్రదర్శించారు. రామాయణానికి ఇది పేరడీ. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. వీడియోలు చూసిన పలువురు ఈ స్కిట్పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నాటకంలో భాగంగా విద్యార్థులు ఉపయోగించిన భాష, హావభావాలు అనుచితంగా ఉన్నాయంటూ విమర్శలు చేస్తున్నారు. హిందువులు ఎంతో గొప్పగా భావించే రామాయణాన్ని కించపరిచారని ఆరోపించారు. మత విశ్వాసాలను దెబ్బ తీసేలా ఈ స్కిట్ ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఐఐటీ బాంబే యాజమాన్యం చర్యలు చేపట్టింది. క్రమశిక్షణా కమిటీని ఏర్పాటు చేసి ఘటనపై దర్యాప్తు జరిపించింది. అనంతరం స్కిట్ ప్రదర్శించిన ఎనిమిది మంది విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. 8 మందిలో నలుగురికి ఒక్కొక్కరికి రూ. 1.2 లక్షల జరిమానా విధించగా మరో నలుగురికి ఒక్కొక్కరికీ రూ. 40 వేల ఫైన్ వేసింది. దీంతోపాటు హాస్టల్ నుంచి డిబార్ చేసింది. మరో నెల రోజుల్లోగా ఈ జరిమానా చెల్లించాలని తేల్చి చెప్పింది. ఈ నిబంధనల్ని ఉల్లంఘిస్తే మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# సింగరేణికి రేవంత్ బొంద పెడుతున్నారు: కేటీఆర్



**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిని తొమ్మిదిన్నరేండ్లు కాపాడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి బీజేపీతో కలిసి బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ 16 ఎంపీ సీట్లు గెలిస్తే ఏం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారని... కానీ ఈరోజు ఏపీలో 16 స్థానాలు గెలిచిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపగలిగిందని అన్నారు. 16 ఎంపీ సీట్లు వస్తే కేంద్రంలో మనం నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఈరోజు బీఆర్ఎస్కు లోక్ సభ స్థానాలు వస్తే కేంద్రంలో నిర్ణయాత్మక స్థానంలో ఉండేవారమన్నారు. కానీ ప్రస్తుతం తెలంగాణలో బీజేపీకి 8, కాంగ్రెస్కు 8 లోక్ సభ స్థానాలు ఉన్నాయని గుర్తు చేశారు. బొగ్గు గనులను వేలం పెట్టవద్దని నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారన్నారు. కానీ ఇప్పుడు బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని కిషన్ రెడ్డి చెబితే%ా% రేవంత్ రెడ్డి పాల్గొంటానని ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. వేలం లేకుండా సింగరేణికి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఒడిశాలో రెండు గనులను నైవేలీ లిగ్నైట్ కంపెనీకి, గుజరాత్లోని గనులను అక్కడి ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారని గుర్తు చేశారు. తమిళనాడులోనూ ప్రభుత్వరంగ సంస్థలకు వేలం లేకుండా కేటాయించారన్నారు.

**లోక్ సభలో బీఆర్ఎస్ లేకపోవడంతోనే ..**


తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ ఒక రక్షణ కవచం, శ్రీరామరక్ష అని కేసీఆర్ ఈ 25 ఏండ్లలో ఒక్కసారి కాదు వేల సార్లు చెప్పారు. కానీ ఇవాళ ఏం జరిగింది. కేసీఆర్ 16 పార్లమెంట్ సీట్లు ఇవ్వండి అని మొత్తుకున్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక పాత్రలో ఉంటామని చెప్పారు. 16 ఎంపీలతో ఏం చేస్తారని సీఎం రేవంత్ రెడ్డితో సహా చాలా మంది చాలా మాట్లాడారు. కానీ ఇవాళ ఏపీలో 16 ఎంపీ సీట్లు గెలిచిన తెలుగు దేశం పార్టీ నిర్ణయాత్మక పాత్రలో ఉంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆగిపోయింది. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్కు చెరో 8 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఈ 16 మంది ఎంపీలను గెలిపిస్తే ఇవాళ హైదరాబాద్లో బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని కేటీఆర్ తెలిపారు.

**సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే**

కేంద్రం మా మెడ మీద కత్తి పెట్టినా బొగ్గు గనులను వేలం వేయకుండా చూశాం. తొమ్మిదిన్నరేండ్లు సింగరేణిని కాపాడుకున్నాం. సింగరేణి లాభపడితే మన రాష్ట్రానికి లాభం జరుగుతుంది. కార్మికులు లాభపడుతారు. సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ ఊదితే దక్షిణ భారతదేశం అంధకారంలోకి వెళ్లిన పరిస్థితి. ఎప్పటికైనా సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన గనుల్లో మనం బొగ్గు తవ్వుకోకుండా అడ్డుకోవడం దుర్మార్గం. సింగరేణి కార్మికులు అన్నీ అర్థం చేసుకోవాలి. సింగరేణి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ గద్దలకు కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్ను ఖతం చేసినట్టే సింగరేణిని ఖతం చేస్తారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 సీట్లు ఇచ్చినందుకు సింగరేణిని నాశనం చేస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వ చేతగానితనం వల్లే మనకు క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోపిడీకి తెర తీశాయి. కేసీఆర్ ఆనాడు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనలేదు. బీఆర్ఎస్ లోక్సభలో లేదు కాబట్టే ఇవాళ సింగరేణి గనులను వేలం వేస్తున్నారు. 2021లో కేంద్రానికి లేఖ రాసిన రేవంత్ ఇప్పుడెందుకు మారిపోయాడు. రేవంత్ రెడ్డికి కేసుల భయం పట్టుకుందా..? సింగరేణిని బొందపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ నిర్ణయానికి కాంగ్రెస్ ఎందుకు వంత పాడుతోంది. రేపు వేలం పాటలో డిప్యూటీ సీఎం ఎందుకు పాల్గొంటున్నారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తన భద్రతకు ముప్పంటూ బెంగాల్ గర్నర్ సంచలన వ్యాఖ్యలు

**కోల్ కతా: పోలీసులతో తన భద్రతకు ముప్పు ఉందని బెంగాల్ గవర్నర్ సి.వి. ఆనంద బోస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇన్ ఛార్జీ అధికారి, ఆయన టీమ్ వల్ల నా భద్రతకు ముప్పు ఉంది. ఇప్పటికే నేను ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సమాచారం ఇచ్చాను. కానీ ఇంత వరకు చర్యలు లేవు" అని ఆందోళన వ్యక్తం చేశారు.**



## సాధ్యమైనంత త్వరలో జాబ్ క్యాలెండర్ : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్: సాధ్యమైనంత త్వరలో జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రూప్ 2, గ్రూప్ 3 ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు, నిరుద్యోగ యువత గురువారం ధర్నా చౌక్ వద్ద నిరసన చేపట్టారు. విద్యార్థుల ధర్నాపై మంత్రి స్పందిస్తూ%ా% త్వరలో గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలను ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాల ఖాళీలను గుర్తించి త్వరలోనే నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము చెప్పిన మాటలను తప్పకుండా నెరవేరుస్తామన్నారు. కొందరు విద్యార్థులు, నిరుద్యోగ మిత్రులు ఈరోజు ధర్నా చేస్తున్నట్లుగా తనకు తెలిసిందని శ్రీధర్ బాబు అన్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో లీగల్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిపుణులతో చర్చిస్తున్నట్లు చెప్పారు. జీవో 46 బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నీట్ పరీక్ష అవకతవకలపై కేంద్రం స్పందించాలని అన్నారు మంత్రి శ్రీధర్బాబు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఒడిశా అసెంబ్లీ స్పీకర్ గా సురామ పాధి

భువనేశ్వర్: ఒడిశా అసెంబ్లీ స్పీకర్ గా బిజెపి సీనియర్ నేత సురామ పాధి ఎన్నికయ్యారు. ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రొటెం స్పీకర్ ఆర్ పి స్వైన్ ప్రకటించారు. ఒడిశా అసెంబ్లీ స్పీకర్ గా ప్రమీలా మల్లిక్ తర్వాత ఈమె ఆ పదవికి ఎన్నికైన రెండో మహిళా స్పీకర్ గా రికార్డు సృష్టించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి, ఉపముఖ్యమంత్రులు కెవి. సింగ్ డియో, ప్రవతి పరిదా, ప్రతిపక్ష నాయకుడు నవీన్ పట్నాయక్, ఇతర సభ్యులు ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సురామ పాధి తనకు అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభా గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. ఆమె నయాగఢ్ జిల్లాలోని రాన్ పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి రెండు సార్లు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. 2004లో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజెడి-బిజెపి కూటమి ప్రభుత్వంలో సహకార మంత్రిగా పనిచేశారు.



# బీహార్ లో బిసి, ఈబిసి, ఎస్సీ, ఎస్టీ 65 శాతం రిజర్వేషన్లు కొట్టేసిన హైకోర్టు

పాట్నా: బీహార్ లో బిసి, ఈబిసి, ఎస్సీ, ఎస్టీలకు 65 శాతం రిజర్వేషన్ల కోటాను పాట్నా హైకోర్టు గురువారం కొట్టేసింది. ఆర్టికల్స్ 14, 15,16 కింద సమానత్వ క్లాజ్ కు విరుద్ధంగా ఉన్నందున బీహార్ రిజర్వేషన్ చట్టం2023 చట్టంను పక్కన పెట్టేసింది. బీహార్ 2023లో తీసుకొచ్చిన శాసనం బిసి, ఈబిసి, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ కోటాను 50 శాతం నుంచి 65 శాతానికి పెంచేందుకు ఉద్దేశించింది. ఈ చట్టంతో బీహార్లో రిజర్వేషన్లు మొత్తం 75 శాతానికి చేరుకుంటాయి. దీంతో రిజర్వేషన్లు ఇచ్చే అతి పెద్ద రాష్ట్రంగా బీహార్ అయ్యేది. కానీ కోర్టు ఈ చట్టం ప్రతిపాదనను ఆమోదించలేదు. ప్రస్తుతానికి రిజర్వేషన్ల కోటా పరిమితి 50 శాతం మేరకే ఉంది. దానికి మించి రిజర్వేషన్లు కల్పించే చట్టాలను కోర్టులు తిరస్కరిస్తున్నాయి.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com